



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 188 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 14 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :188 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 14 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## నన్ను ప్రపంచ బ్యాంక్ జీతగాడని విమర్శించారు

- విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన తొలి ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమేనన్న చంద్రబాబు
- దేశంలో కరెంట్ కొరత లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశామని వెల్లడి
- 1988లోనే విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామన్న సీఎం



పెన్ పవర్ డెస్క్:విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన తొలి ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 1988లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామని... విద్యుత్ రంగాన్ని జనరేషన్, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్ మిషన్ గా విభజించామని చెప్పారు. ఎనర్జీ ఆడిటింగ్ ను తీసుకొచ్చామని... దేశంలో కరెంట్ కొరత లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశామని తెలిపారు. అసెంబ్లీలో ఇంధన శాఖపై జరిగిన చర్చలో మాట్లాడుతూ ఆయన ఈ మేరకు వివరాలను వెల్లడించారు. వ్యవసాయానికి వినియోగించే విద్యుత్ కు ఛార్జీలను యూనిట్ చొప్పున వసూలు చేసే పరిస్థితి ఉండేదని... ఆ పరిస్థితి నుంచి శ్లాబ్ రేటుతో రైతులను ఆదుకున్నది టీడీపీ ప్రభుత్వమేనని చెప్పారు. 2014లో రాష్ట్రంలో 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉండేదని... 2014 డిసెంబర్ కు ఎక్కడా కరెంట్ కొరత లేకుండా చేశామని, 2018 నాటికి మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ ఇస్తున్నామని గర్వంగా చెపుతున్నానని అన్నారు. మీటర్ రీడింగ్ కోసం స్పాట్ బిల్లింగ్ తీసుకొచ్చామని తెలిపారు. తనను ప్రపంచబ్యాంకు జీతగాడు అని విమర్శలు చేశారని చెప్పారు.

**అంతర్జాతీయ అంశంగా పీపీఏల రద్దు**

విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని.. వైకాపా ప్రభుత్వం లోటు పరిస్థితికి తీసుకెళ్లిందని చంద్రబాబు మండిపడ్డారు. పరిశ్రమలు కరెంట్ వాడితే సర్ఛార్జీ విధించిన ఘనత ఆ ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందని సీఎం చెప్పారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీ అని చెప్పారు. 2019-24 మధ్య అసమర్థ పాలనతో రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైకాపా ప్రభుత్వం పీపీఏలను రద్దు చేసేసిందని.. ఆ విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందని గుర్తుచేశారు. దావోస్‌లోనూ దీనిపై చర్చ జరిగిందన్నారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజానా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## యూనివర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా చర్యలు

- అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఆంధ్రా విశ్వవిద్యాలయంలో అక్రమాలపై చర్చ
- వైసీపీ హయాంలో అనేక అక్రమాలు జరిగాయన్న టీడీపీ ఎమ్మెల్యేలు
- ఏయూలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తామన్న మంత్రి లోకేశ్



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా కూటమి ప్రభుత్వ చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈరోజు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఆంధ్రా విశ్వవిద్యాలయంలో అక్రమాలపై చర్చ జరిగింది. వైసీపీ హయాంలో అనేక అక్రమాలు జరిగాయని టీడీపీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఆంధ్రా యూనివర్సిటీలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తామని అన్నారు. ఇన్‌ఛార్జ్ వీసీ ఇప్పటికే విచారణకు ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ విచారణ నివేదిక

వివరాలు 2లో..

## నాగబాబు, బీద రవిచంద్ర సహా ఎమ్మెల్సీలుగా ఐదుగురు ఏకగ్రీవం

- టీడీపీ నుండి ముగ్గురు నామినేషన్లు
- బీజేపీ నుండి సోము వీర్రాజు, జనసేన నుండి నాగబాబు నామినేషన్లు
- ఏకగ్రీవమైనట్లు ప్రకటించిన రిటర్నింగ్ అధికారి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏక గ్రీవమయ్యాయి. ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవ మైనట్లు

వివరాలు 2లో..

## జగన్ ను కలిసిన పిన్నెల్లికి చెందిన 400 కుటుంబాలు



- పిన్నెల్లిలో 400 వైసీపీ సానుభూతిపరుల కుటుంబాలపై గ్రామ బహిష్కరణ
- ఛలో పిన్నెల్లికి సిద్ధమవుతున్న వైసీపీ
- అందరికీ పార్టీ అండగా ఉంటుందన్న జగన్

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ ను గురజాల నియోజక వర్గం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామస్తులు కలిశారు. గ్రామంలోని 400 సానుభూతిపరుల కుటుంబాలపై గ్రామ బహిష్కరణ వేటు వేశారు. ఇదే అంశంపై వైసీపీ హైకోర్టులో పోరాడుతోంది. ఛలో పిన్నెల్లి కార్యక్రమానికి వైసీపీ సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా పిన్నెల్లి గ్రామం వైసీపీ సానుభూతిపరులతో జగన్ మాట్లాడుతూ... పూర్తి న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

వివరాలు 2లో..

## అమరావతి రైతులకు అండగా నిలిచా.. కేసులు పెట్టినా వెనకడుగు వేయలేదు



- బీఆర్ నాయుడుని సన్మానించిన అమరావతి రైతు ఐకాస
- ఉద్యమం సమయంలో చంద్రబాబు సూచనతో అమరావతి రైతులతో సమావేశమయ్యానన్న బీఆర్ నాయుడు
- అమరావతిలాంటి ఉద్యమాన్ని తాను ఇప్పటి వరకు చూడలేదని వ్యాఖ్య

వివరాలు 2లో..

## జగన్ ను భూబకాసురుడు అనడం కరెక్ట్ కాదు

- ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి సరైన సమాధానాలు రావడం లేదన్న బొత్స
- తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపాటు
- అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తే తాము సమాధానాలు చెప్పలేమని వ్యాఖ్య



వివరాలు 2లో..

## రక్త ప్రవాహాన్ని తలపించేలా 'బ్లడ్ రెయిన్'...

### ఇరాన్ బీచ్‌లో టూరిస్టులు మస్త్

- ఇరాన్ బీచ్ లో 'బ్లడ్ రెయిన్'..
- రక్త ప్రవాహంలా సముద్రంలోకి చేరుతున్న వర్షపు నీరు
- ఎరుపు వర్ణంలోకి మారిన తీరప్రాంతం
- సోషల్ మీడియాలో వైరల్ గా మారిన వీడియో



పెన్ పవర్ డెస్క్:ఇరాన్ లోని రెయిన్ బో ఐలాండ్ లో రక్తంలా ఎర్రని రంగులో వర్షం కురిసింది. ఆకాశం నుంచి ధారగా కురుస్తున్న వర్షం అక్కడి కొండలపై చేరగానే ఎరుపు వర్ణంలోకి మారిపోతోంది. అది రక్తపు నీరులా ప్రవహించి సముద్రంలోకి చేరుతోంది. దీంతో బీచ్ మొత్తం ఎరుపు రంగులోకి మారి భయపెడుతోంది. ఏటా ఈ దృశ్యం చూసేందుకు లక్షలాదిగా పర్యాటకులు ఇరాన్ లో వాలిపోతుంటారు. తాజాగా కొంత మంది టూరిస్టులు రెయిన్ బో ఐలాండ్ లో వర్షాన్ని ఎంజాయ్ చేశారు. ఎరుపు రంగులో రక్తాన్ని తలపించేలా పారుతున్న వరద నీటిలో

వివరాలు 2లో..

## కోటరీలో ఉన్నదే మనం కదా..

### విజయసాయికి గుడివాడ అమర్ నాథ్ కౌంటర్

- విజయసాయిరెడ్డికి గుడివాడ అమర్ నాథ్ కౌంటర్
- జగన్ చుట్టూ ఉన్న కోటరీపై విజయసాయి విమర్శలు
- మొన్నటి దాకా కోటరీలో ఉండి... ఇప్పుడు కోటరీ గురించి మాట్లాడితే ఎలాగన్న అమర్ నాథ్
- విజయసాయి వ్యాఖ్యలను ప్రజలు హర్షిస్తారా? అని ప్రశ్న



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ చుట్టూ కోటరీ ఉంద ని... ఆ కోటరీ వల్లే తాను జగన్ కు దూరమయ్యానని మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి నిన్న వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. కోటరీని దూరం పెట్టకపోతే జగన్ కు భవిష్యత్తు ఉండదని అన్నారు. ఈ వ్యాఖ్యలపై వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ స్పందిస్తూ

వివరాలు 2లో..

## నాగం గారూ... ఎలా ఉన్నారు? ఆరోగ్యం ఎలా ఉంది?

### సీఎం చంద్రబాబు ఆత్మీయ పలకరింపు

- ఏపీ అసెంబ్లీలో చంద్రబాబును కలిసిన తెలంగాణ సీనియర్ నేత జనార్ధన్ రెడ్డి
- ఏపీలో వైఎస్ హయాంలో ఓబులాపురం గనుల దోపిడీపై టీడీపీ తరపున నాగం పోరాటం
- ఈ క్రమంలో ఆయనపై పలు కేసులు నమోదు
- ఆ కేసులను ఈరోజు కొట్టివేసిన విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టు
- కోర్టుకు హాజరైన తర్వాత చంద్రబాబును కలిసిన నాగం జనార్ధన్ రెడ్డి



పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడును అసెంబ్లీలో కలిశా రు. చాలాకాలం తరువాత తనను కలిసిన నాగంను సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీలుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్ ఏకగ్రీవం



పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలోని ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఐదు స్థానాలకు ఐదు నామినేషన్లు రావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు, బీఆర్ఎస్ నుండి ఒకరు, సీపీఐ నుండి ఒకరు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు.దీంతో, కాంగ్రెస్ అభ్యర్థులు

వివరాలు 2లో..

- ఐదు నామినేషన్లు రావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటన
- కాంగ్రెస్ నుండి ముగ్గురు, బీఆర్ఎస్, సీపీఐ నుండి ఒక్కొక్కరు చొప్పున ఏకగ్రీవం

## వైఎస్ వివేకా పీఏ పెట్టింది తప్పుడు కేసు

### పులివెందుల పోలీసులు

- వివేకా పీఏ కృష్ణారెడ్డి ఫిర్యాదుతో సునీత, రాజశేఖర్ రెడ్డి, రామ్ సింగ్ లపై కేసు నమోదు
- ఇది తప్పుడు కేసు అని తేలిందన్న పులివెందుల పోలీసులు
- జమ్మలమడుగు కోర్టులో చివరి ఛార్జ్ షీట్ ను దాఖలు చేసిన పులివెందుల డీఎస్పీ



పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి పీఏ కృష్ణారెడ్డి పెట్టింది తప్పుడు కేసు అని పులివెందుల పోలీసులు నిర్ధారించారు. 2023 డిసెంబర్ 15న కృష్ణారెడ్డి ఫిర్యాదుతో వివేకా కుమార్తె సునీత, అల్లుడు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# మారుతోన్న చైనా.... కాళ్ల బేరానికి

చైనా దేశం టోన్ మార్చింది. అంతర్జాతీయంగా భారత్‌కు పెరుగుతున్న పరపతి ఒకవైపు.. ప్రపంచంలో చైనా ఒంటరిగా మారుతుండటం మరోవైపు.. ఇక, ట్రంప్ చేసే టారిఫ్ వార్‌కి చైనా మార్కెట్లో ముచ్చెమటలు పడుతున్నాయి. భారత్‌లాగా దౌత్యం నేర్చుకోని డ్రాగన్ కంట్రీ.. పొగర్ని తగ్గించుకొని కలిసిపోదామనే పాట పాడుతోంది. ఆర్థికంగా భారత్ పరుగులుపెడుతుంటే.. అనుకున్న లక్ష్యాలు చేరుకోలేక చైనా నానాపాట్లు పడుతుంది.చిన్నా చితకా దేశాలకు అప్పులిచ్చి, వాళ్లను తన గుప్పెట్లోకి లాగాలనుకున్న డ్రాగన్ కంట్రీ.. అంతర్జాతీయంగా అభాసుపాలయ్యింది. స్వదేశంలో సవాలక్షా సమస్యలతో సతమతమవుతోంది. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను నమ్ముకుంటే తీవ్రవాదం తప్ప తిరిగొచ్చేది ఏమీ లేదని అర్థమయ్యింది. ఇప్పుడు చైనాకున్న ఒకే ఒక్క దారి.. భారత్‌తో రాజీ పడటమే. అమెరికా వేసే టారిఫ్ బరువులు తట్టుకోవాలంటే.. భారత్ లాంటి భాగస్వామ్యం అత్యవసరం అయ్యింది. బ్రిక్స్ వేదిక ఎలాగూ ఉంది కాబట్టి భారత్‌తో బంధం పెంచుకోవాలని అనుకుంటుంది.చైనా-భారత్‌లు ఒకదానికి ఒకటి అతిపెద్ద పొరుగు దేశాలనీ.. రెండు దేశాలూ ఒకరి విజయానికి ఒకరు దోహదపడే విధంగా భాగస్వాములుగా ఉండాలని చైనా ఎల్లప్పుడూ నమ్ముతున్నట్లు చైనా విదేశాంగ మంత్రి వెల్లడించారు. అందుకే, డ్రాగన్-ఎలిఫాంట్‌లు కలిసి సహకారించుకోవాలని అన్నారు. అయితే, వాంగ్ కేవలం మంత్రి మాత్రమే కాదు, చైనాలో అతిపెద్ద, అధికార పార్టీ అయిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనాకు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా వాంగ్ ఉన్నారు. కాబట్టి, ఆయన మాట కచ్చితంగా చైనా అధ్యక్షుడి మాటతో సమానంగానే పరిగణించాల్సి ఉంటుంది. అందుకే, గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన దేశాలుగా ఉన్న భారత్-చైనాల సాంగత్యం స్ట్రాంగ్ అవ్వాలని కోరారు.ఇక, గ్లోబల్ సౌత్‌లో ఆధిపత్యం, అధికార రాజకీయాలు వంటివి లేకుండా ఇరు దేశాలు బాధ్యతగా వ్యవహరించాలని పిలునిచ్చారు. రెండు దేశాల చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడమే కాకుండా అంతర్జాతీయ సంబంధాలను నియంత్రించే ప్రాథమిక నిబంధనలను కూడా నిలబెట్టాలని మంత్రి వాంగ్ ఆశించారు. చైనా-భారత్‌లు చేతులు కలిపితే.. అంతర్జాతీయ సంబంధాలలో గొప్ప ప్రజాస్వామ్యానికి ప్రాతినిధులుగా ఉంటామనీ.. గ్లోబల్ సౌత్‌ని బలంగా మార్చుకోడానికి అవకాశాలు బాగా మెరుగుపడతాయని అన్నారు.అయితే, చైనా మంత్రి వాంగ్ చెప్పిన మాటల్లో.. అభివృద్ధి చెందుతున్న రెండు అతిపెద్ద దేశాలుగా.. చైనా-భారత్‌లు ఒకరినొకరు తగ్గించుకునే బదులు ఒకరినొకరు సహకరించుకుందామనే ధోరణి కనిపిస్తోంది. అలాగే, ఒకరినొకరు రక్షించుకోవడానికి బదులుగా ఒకరితో ఒకరు కలిసి పనిచేయాలనే అభిప్రాయం ఉంది. చైనా తన అవసరం కోసం ఎంత ఆత్రుత పడుతుందంటే.. ఇటీవల వరకూ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమైన సరిహద్దు వివాదాలను ద్వైపాక్షిక సంబంధాలతో ముడిపెట్టొద్దని కోరుతోంది.ఇలాంటి చిన్న చిన్న అంశాలు రెండు దేశాల మధ్య దౌత్యాన్ని మొత్తంగా ప్రభావితం చేయకూడదని అంటోంది. ఈ క్రమంలో.. భారత్-చైనాలు రెండూ పురాతన నాగరికతలని చెబుతూ చారిత్రక సారుప్యతను కూడా తెరమీదకు తీసుకొస్తుంది. అందుకే, న్యాయమైన పరిష్కారం కోసం సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని కొనసాగించడానికి రెండు దేశాలకు తగినంత జ్ఞానం, సామర్థ్యం ఉన్నాయంటూ చైనా మైత్రి మంత్రం చదువుతోంది.

తూర్పు లడఖ్‌లో సైనిక విరమణ ప్రక్రియను పూర్తి చేయడానికి రెండు దేశాలు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. అయితే, ముందుగా భారత్ దీనిపై స్పందించింది. చైనాతో సంబంధాలను నార్మలైజ్ చేయడం కోసం జాగ్రత్తగా నడవాలని కోరుకుంది. అలాగే, ఇటీవల, చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌తో జరిగిన సమావేశంలో, భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఇందులో, ఇరుదేశాల మధ్య సంబంధాల్లో పరస్పర విశ్వాసాన్ని పునరుద్ధరించాలనీ.. సరిహద్దు శాంతిని సంయుక్తంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు.అమెరికాకు చైనాకు మధ్య టారిఫ్‌ల చిచ్చు రాజుకుంది. దీనితో, అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా వస్తువులపై 20% సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి ప్రతిస్పందనగా చైనా.. అమెరికా దిగుమతులపై ప్రతి-సుంకాలను విధించింది. ఈ చర్య ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధానికి కారణం అయ్యింది. అమెరికా సుంకాలు ప్రపంచ వాణిజ్య సంస్థ నియమాలను ఉల్లంఘిస్తున్నాయని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. అమెరికా-చైనాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నప్పటికీ, పరిష్కారం కోసం ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. రాబోయే రోజుల్లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రెసిడెంట్ ట్రంప్ మాట్లాడే అవకాశం ఉంది. ఇద్దరు నాయకులు ఇద్దరికీ ప్రయోజనం చేకూరే ఒప్పందంపై చర్చలు జరపుతారనే అంచాలు ఉన్నాయి. ఇవి వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించగలవని, ఆర్థిక అంతరాయాలను నివారించవచ్చని భావిస్తున్నారు. అయితే, ఈ వాణిజ్య యుద్ధం ప్రభావం అంతకుమించింది. అందుకే.. ట్రంప్ టారిఫ్‌లపై మండిపడిన చైనా.. "అమెరికా యుద్ధం కోరుకుంటే అది టారిఫ్ వార్ అయినా, ట్రేడ్ వార్ అయినా, లేదా మరే ఇతర యుద్ధమైనా.. మేము తుది వరకు పోరాడేందుకు సిద్ధం" అని చైనా రాయబార కార్యాలయం తేల్చి చెప్పింది.రెండు దేశాలు ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అమెరికా దిగుమతులపై చైనా విధించే సుంకాలు.. అమెరికన్ వ్యాపారాలు, వినియోగదారులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. అయితే, చైనా వస్తువులపై అమెరికా విధించే సుంకాలు వల్ల ధరలు పెరిగి, డిమాండ్ తగ్గడానికి దారితీయవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టి, ఈ పరిస్థితుల్లో చైనాకు మరో అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్ సహకారాన్ని డ్రాగన్ కంట్రీ కోరకుంటుంది. అమెరికా, చైనాల మధ్య టారిఫ్ వార్ నడిచినప్పుడు భారత్ భారీగా లాభపడింది. ట్రంప్ మొదటి పదవీ కాలంలో చైనాపై సుంకాలు పెంచిన తర్వాత? భారత్ నుండి అమెరికాకు ఎగుమతులు పెరిగాయి. ఆ సమయంలో అమెరికాకు ఎగుమతులు చేసే దేశాల్లో భారత్ నాలుగో అతిపెద్ద లబ్దీదారుగా నిలిచింది. అలాగే, ప్రస్తుతం చైనా దిగుమతులపై అమెరికా భారీగా సుంకాలు విధించడంతో మరోసారి యూఎస్ ప్రత్నమ్నాయ సరఫరాదారుల కోసం చూస్తుంది.భారత్‌పై కూడా ట్రంప్ పరస్పర సుంకాలు విధించడం.. ఏప్రిల్ నుండి అవి అమల్లోకి వస్తుండగా.. భారత్ తెలివైన స్టెప్ తీసుకుంది. అమెరికా, భారత్ మధ్య ఫ్రీ ట్రేడ్‌ను తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అంటే, ఇరు దేశాల మధ్య వాణిజ్యంలో సుంకాలు నామమాత్రంగా ఉంటాయి. దీనితో ఇప్పుడు ట్రంప్ కూడా భారత్ వైపు మొగ్గారు. ఈ పరిణామంతో భారత్ అమెరికా వాణిజ్య సంబంధాలు మరింత మెరుగ్గా నడుస్తాయి. ఇది కచ్చితంగా చైనా ఆర్థిక వ్యవస్థకు నష్టమనే చెప్పాలి.ప్రస్తుతం ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయంతో ప్రపంచ వాణిజ్య వ్యవస్థపై భారీ ప్రభావం పడే అవకాశం ఉంది. అలాగే, అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలైతే.. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన ఈ రెండు దేశాలపైనే కాకుండా, ప్రపంచ దేశాలపైనా తీవ్ర ప్రభావం పడనుంది. ఈ తరుణంలో.. చైనా భారత్‌ను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తోంది. అమెరికాతో చెడినప్పటికీ.. భారత్‌తో వాణిజ్యాన్ని నడిపే విధంగా వ్యూహాలు రచిస్తోంది. ఎందుకంటే, భారతదేశంలో చైనా యాప్‌లు నిషేధానికి గురైనప్పటికీ.. సరిహద్దుల్లో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు వచ్చినప్పటికీ.. భారత్, చైనా మధ్య వాణిజ్యం లాభసాటిగానే సాగింది.ఇటీవల భారతదేశంతో చైనా ద్వైపాక్షిక వాణిజ్య గణాంకాలను చూస్తే.. 2021 నుండి 2022 వరకు, సుమారు ₹130 బిలియన్ల వాణిజ్యం జరిగింది. ఇది మునుపటి ఆర్థిక సంవత్సరం కంటే 44 శాతం ఎక్కువ. అలాగే, చైనాకు భారతదేశం ఎగుమతులు కూడా 202-21లో ఉన్న ₹17.51 బిలియన్లతో పోల్చుకుంటే.. 2021-22 నాటికి ₹26.46 బిలియన్లుగా పెరిగాయి. ఇక, ఒక దేశం ఎగుమతి ప్రధాన దేశంగా ఉండాలంటే.. అది దిగుమతి ప్రధాన దేశంగా కూడా ఉండాలి. దాని ధర కారణంగా చైనా భారతదేశానికి అత్యంత ముఖ్యమైన దిగుమతి వనరు. కాబట్టి, చైనాకు భారత్ అవసరం ఉంది. మరి, చైనా కొత్త బాణీ ఈ బంధాన్ని ఎక్కడ వరకూ తీసుకెళ్తుందో.. ఎప్పటిలాగే, మధ్యలో వదిలేస్తుందో చూడాలి.

# కోటరీలో ఉన్నదే మనం కదా..

- మొదటి పేజీ తరువాయి
విజయసాయిపై సెటైర్లు వేశారు. వైసీపీలో ఉన్నప్పుడు ఢిల్లీలో ఆయన మాట్లాడిన మాటలకు... ఇప్పుడు విజయవాడలో మాట్లాడిన మాటలకు ఎక్కడా పొంతన లేదని విమర్శించారు. జగన్ చుట్టూ ఉన్న కోటరీ ప్రజలేనని చెప్పారు. అయినా ఏ పార్టీలో కోటరీ ఉండదో చెప్పండని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు చుట్టూ కోటరీ లేదా? అని అడిగారు. మొన్నటి వరకు కోటరీలో ఉన్న మనమే... ఇప్పుడు కోటరీ గురించి మాట్లాడితే ఎలాగని అన్నారు. ఒకరి మీద ప్రేమ పుట్టినప్పుడు.. మరొకరిపై ప్రేమ విరిగిపోతుందని చెప్పారు. ఇప్పుడు విజయసాయికి ఎవరి మీద ప్రేమ పుట్టిందో తెలియదని వ్యాఖ్యానించారు. పార్టీ మారిన వ్యక్తి నుంచి ఇంతకంటే ఏం ఆశిస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మూడు వర్గాలు ఉన్నాయని... ఒకటి కూటమి వర్గం, రెండోది వైసీపీ వర్గం, మూడోది ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వైపు చూసే వర్గం అని చెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కీలక పదవులను అనుభవించిన వాళ్లు

ఇప్పుడు పార్టీలు మారుతున్నారని విమర్శించారు. జగన్ అధికారంలోకి వచ్చి ఉంటే పార్టీ నుంచి వాళ్లు వెళ్లిపోయేవారా? అని ప్రశ్నించారు. విజయసాయి వ్యాఖ్యలను ప్రజలు హర్షిస్తారా? అని అడిగారు. ఆయన వ్యాఖ్యలను చూస్తుంటే మళ్లీ రాజకీయాల వైపు చూస్తున్నట్టు అనిపిస్తోందని చెప్పారు.

# జగన్ ను భూబకాసురుడు అనడం కరెక్ట్ కాదు

**పెన్ పవర్ డెస్క్:**ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వం నుంచి సరైన సమాధానాలు రావడం లేదని శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. 2014 నుంచి జరిగిన స్కామ్ లపై మాట్లాడాలని తాము అడిగామని... అమరావతి భూములు, స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్, అగ్రిగోల్డ్ దందాలు అన్నింటిపై విచారణ జరపాలని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ను భూబకాసురుడు అని అనడం సరికాదని చెప్పారు. నిరాధార ఆధారాలు చేయడం సరికాదని అన్నారు. కూటమి ప్రభుత్వానికి దశ, దిశ లేదని బొత్స విమర్శించారు. తమపై వచ్చిన ఆరోపణలను తాము ఖండించలేదని... మీ దగ్గర ఆధారాలు ఉంటే చూపించాలని కోరుతున్నామని చెప్పారు. సభలో లేని వ్యక్తి గురించి మాట్లాడటం కరెక్ట్ కాదని అన్నారు. అమరావతిలో జరిగింది భూకుంభకోణమని ఆరోపించారు. ఏ అంశంపై చర్చ జరిగినా సమాధానం చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తే తాము సమాధానాలు చెప్పలేమని అన్నారు.

# అమరావతి రైతులకు అండగా నిలిచా.. కేసులు పెట్టినా వెనకడుగు వేయలేదు

**పెన్ పవర్ డెస్క్:**అమరావతి రైతులను గత వైసీపీ ప్రభుత్వం ఎన్నో విధాలుగా హింసించిందని టీటీడీ ఛైర్మన్, టీవీ5 ఛానల్ అధినేత బీఆర్ నాయుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల ప్రకటన చేసిన తర్వాత అమరావతి రైతులకు మద్దతుగా ఉండాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. రైతు బిడ్డగా అమరావతి రైతులకు అండగా నిలిచానని... కేసులు పెట్టినా వెనకడుగు వేయలేదని చెప్పారు. బీఆర్ నాయుడుకి వెలగపూడిలో రాజధాని రైతు ఐకాస ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు సూచన మేరకు అమరావతి రైతులతో తాను సమావేశమయ్యానని బీఆర్ నాయుడు తెలిపారు. విజయవాడ, రాజమండ్రిలో అమరావతి రైతులు, మహిళల పాదయాత్రలో పాల్గొన్నానని చెప్పారు. అమరావతిలాంటి ఉద్యమాన్ని తాను ఇప్పటి వరకు చూడలేదని అన్నారు. రాజధాని రైతులు, మహిళల కన్నీరులో వైసీపీ కొట్టుకుపోయిందని

చెప్పారు. అమరావతి ఉద్యమం విజయవంతం అయినందున ఈ నెల 15న శ్రీనివాసుడి కల్యాణం నిర్వహిస్తున్నామని... ఆ కార్యక్రమంలో అమరావతి రైతులందరూ పాల్గొన్నారని కోరారు.

# రక్త ప్రవాహాన్ని తలపించేలా 'బ్లడ్ రెయిన్'...

- మొదటి పేజీ తరువాయి
గంతులు వేశారు. సముద్ర తీరంలోని గుట్టలపై పడిన వర్షం జలపాతంలా కిందకు దూకుతుంటే కేరింతలు కొట్టారు. ఈ ఎర్రని ప్రవాహాన్ని ఓ నెటిజన్ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో ఈ వీడియో వైరల్ గా మారింది. పకృతిలోని వింతలకు ఇదొక ఉదాహరణ అని, ఉన్నఫళంగా అక్కడికి చేరాలని ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.రెయిన్ బో ఐలాండ్ ప్రాంతంలో చాలా ఏళ్ల క్రితం ఓ అగ్ని పర్వతం ఉండేదని, దాని నుంచి వెలువడిన లావా చల్లారి ఈ దీవి ఏర్పడిందని ఇరాన్ చరిత్రకారులు చెబుతున్నారు. అక్కడి మట్టిలో ఐరన్ ఆక్సైడ్ కంటెంట్ చాలా అధిక మోతాదులో ఉంటుందని, వర్షపు నీరు రక్త వర్ణంలోకి మారడానికి కారణం ఇదేనని వివరణ ఇచ్చారు. ఈ అరుదైన దృశ్యాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు రెయిన్ బో ఐలాండ్ కు వస్తుంటారని చెప్పారు.

# నాగం గారూ... ఎలా ఉన్నారు? ఆరోగ్యం ఎలా ఉంది?

- మొదటి పేజీ తరువాయి
ఆప్యాయంగా పలకరించారు. నాగం గారూ... ఎలా ఉన్నారు... ఆరోగ్యం ఎలా ఉంది... చాలా రోజులు అయ్యింది కలిసి అంటూ ఆత్మీయంగా పలకరించారు. పిల్లలు ఏం చేస్తున్నారు అని ఆరా తీశారు. నాగం కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్న చంద్రబాబు... ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయనకు సూచించారు. ఓబులాపురం మైనింగ్ అంశంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం నేతలు చేసిన ఉద్యమాలపై నాడు కేసులు నమోదు అయ్యాయి. ఆ కేసుల విచారణలో భాగంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం జనార్థన్ రెడ్డి గురువారం హాజరయ్యారు. ఆనాటి కేసులను ఎట్టకేలకు కొట్టివేయడంపై చంద్రబాబు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా జనార్థన్ రెడ్డి అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

భేటీ సందర్భంగా ఇరువురు నేతలు పలు పాత ఘటనలను గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడు చేసిన ప్రజా పోరాటాల గురించి చర్చించుకున్నారు. నాగం ఫైర్ బ్రాండ్‌గా ఉండేవారని...

పార్టీ ఆదేశిస్తే దూసుకుపోయేవాళ్లని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఎంతో ఎమోషన్‌గా ఉండేవారంటూ నాటి ఘటనలను ప్రస్తావించారు. నాలుగవసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నాగం వ్యాఖ్యానించారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి... తెలుగు ప్రజలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలనేదే తన అభిమతమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# ఎమ్మెల్సీలుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్ ఏకగ్రీవం

- మొదటి పేజీ తరువాయి
విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి దాసోజు శ్రవణ్, సీపీఐ అభ్యర్థి నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీలుగా ఎన్నికైనట్లు ప్రకటించారు.వీరితో పాటు ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినప్పటికీ, నిబంధనల మేరకు లేవంటూ రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటి సాయంత్రం

ఐదు గంటలకు ముగిసింది. గడువు ముగిసేవరకు ఐదు నామినేషన్లు మాత్రమే రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు.

# వైఎస్ వివేకా పీఏ పెట్టింది తప్పుడు కేసు

- మొదటి పేజీ తరువాయి
రాజశేఖర్ రెడ్డి, సీబీఐ ఎస్పీ రామ్ సింగ్ లపై అప్పటి పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, ఆ ముగ్గురిపై పెట్టిన కేసు తప్పుడు కేసు అని విచారణలో తేలిందని పులివెందుల పోలీసులు తాజాగా వెల్లడించారు. ఈ మేరకు జమ్మలమడుగు కోర్టులో చివరి ఛార్జ్ షీట్ ను పులివెందుల డీఎస్పీ దాఖలు చేశారు. పులివెందుల మేజిస్ట్రేట్ సెలవులో ఉన్నందున ఛార్జ్ షీట్ ను జమ్మలమడుగు కోర్టులో సమర్పించారు. ఈ కేసులో 23 మంది సాక్షులను విచారించినట్టు ఛార్జ్ షీట్ లో పోలీసులు పేర్కొన్నారు.

# జగన్ ను కలిసిన పిన్నెల్లికి చెందిన 400 కుటుంబాలు

- మొదటి పేజీ తరువాయి
గ్రామంలోకి వస్తే చంపేస్తామని కూటమి నేతలు బెదిరిస్తున్నారని జగన్ కు వారు చెప్పారు. మీ అందరికీ పార్టీ అండగా ఉంటుందని జగన్ అన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్ ఆధ్వర్యంలో పిన్నెల్లి గ్రామస్తులు జగన్ ను కలిశారు. చెన్నాయపాలెం, మాదెనపాడు, తురకపాలెం గ్రామాలకు చెందిన మరికొందరు కూడా జగన్ ను కలిశారు.

# యూనివర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా చర్యలు

- మొదటి పేజీ తరువాయి
అందిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. గతంలో ఏయూ వీసీగా పనిచేసిన ప్రసాదరెడ్డి వైసీపీ అధ్యక్షుడి తరహాలో వ్యవహరించారని మండిపడ్డారు. ఎంతో పేరున్న ఆంధ్రా విశ్వవిద్యాలయాన్ని రాజకీయ వేదికగా ఆయన మార్చేశారని ఆరోపించారు. ఏపీలోని ఇతర వర్సిటీల ప్రక్షాళన కూడా జరగాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు. ఏయూ విషయంలో నిర్దిష్ట కాలంలో విచారణ జరగాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు.

# నాగబాబు, బీద రవిచంద్ర సహా ఎమ్మెల్సీలుగా ఐదుగురు ఏకగ్రీవం

- మొదటి పేజీ తరువాయి
ఎన్నికల అధికారి ప్రకటించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. టీడీపీ నుండి ముగ్గురు, జనసేన, బీజేపీ నుండి ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. ఏకగ్రీవం కావడంతో జనసేన తరఫున నామినేషన్ దాఖలు చేసిన కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు), బీద రవిచంద్ర (టీడీపీ), బి తిరుమల నాయుడు (టీడీపీ), కావలి గ్రీష్మ (టీడీపీ), సోము వీర్రాజు (బీజేపీ) ఏకగ్రీవమైనట్లు రిటర్నింగ్ అధికారి ఆర్ వనితారావు వెల్లడించారు. అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు.

# మంత్రి పదవి ఇవ్వడం రేవంత్ రెడ్డి చేతిలో లేదు.. ఢిల్లీ నుండి ఆదేశాలు రావాలి: మల్‌రెడ్డి రంగారెడ్డి

### మంత్రి పదవులు నిర్ణయించేది రేవంత్ రెడ్డి కాదన్న రంగారెడ్డి

### తనకు మంత్రి పదవి ఇవ్వాలని రేవంత్ రెడ్డికి ఉన్నా ఇవ్వలేకపోతున్నాడని వ్యాఖ్య

### విజయశాంతి ఢిల్లీకి వెళ్లి ఎమ్మెల్సీ పదవి తెచ్చుకున్నారని ఆరోపణ




తనకు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్నప్పటికీ ఆయన చేతిలో ఏమీ లేదని, ఢిల్లీ నుండి ఆదేశాలు రావాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవులు నిర్ణయించేది రేవంత్ రెడ్డి కాదని, పార్టీ అధిష్ఠానం ఢిల్లీలో నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు.తనకు మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రికి ఉందని, కానీ ఇవ్వలేకపోతున్నాడని అన్నారు. విజయశాంతి ఢిల్లీకి వెళ్లి ఎమ్మెల్సీ పదవిని తెచ్చుకున్నారని ఆరోపించారు. సుమారు రెండు వారాల క్రితం కూడా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచింది తాను ఒక్కడినేనని, కాబట్టి తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని వ్యాఖ్యానించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే వచ్చే ఎన్నికలలో వేరే పార్టీ వాళ్లను నేనే గెలిపిస్తానని వ్యాఖ్యానించారు.

# గోవుల అక్రమ రవాణా




**కుక్కునూరు,పెన్ పవర్,మార్చి 13:**మండలంలోని వింజరం గోదావరి ఒడ్డు నుంచి గోవుల అక్రమ రవాణా కొనసాగుతుంది.గురువారం ఉదయం వింజరం గోదావరి నది దాటి పెద్ద ఎత్తున గోవులు తరలి రావడంతో ఇది గమనించిన స్థానికులు సచివాలయ సిబ్బందికి సమాచారం ఇవ్వగా సచివాలయ వెటర్నరీ సిబ్బంది వచ్చి వాటిని పరిశీలించిన తరువాత వారి వద్ద నుంచి ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో పై అధికారుల సమాచారం మేరకు సచివాల సిబ్బంది వాటిని వింజరం పంచాయతీలోని ఎర్రబోరు బందెల దొడ్డికి 20 గోవులను తరలించారు.అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు.ఈ విషయంపై విశ్వహిందూ పరిషత్ సభ్యులు అక్కడికి చేరుకున్నారు.ఎప్పటినుంచి ఈ అక్రమ గో రావణా కొనసాగుతుందనేది అధికారులు గుర్తించి అడ్డుకట్ట వేయాలని,ప్రస్తుతం పట్టుబడిన 20 గోవులను అధికారులు గోశాలకు తరలించి వాటిని సంరక్షించాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఈ గోవుల తీసుకొచ్చే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని వారిపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# జిల్లాలో ఘనంగా తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు





**కాకినాడ.పెన్ పవర్ మార్చి 13 :**వాల్మీకి సంస్కృతంలో రచించిన రామాయణాన్ని పామరులకు సైతం అర్థమయ్యే రీతిలో తెలుగులో రచించిన మొట్టమొదటి తెలుగు కవయిత్రిగా మొల్లమాంబ ప్రసిద్ధికెక్కిందని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి సందర్భంగా జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కాకినాడ రూరల్ మండలం స్థానిక బోట్ క్లబ్ వద్ద గల ఆమె విగ్రహానికి జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీ, అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం శాలివాహన సంఘం ప్రతినిధులు ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ 15వ శతాబ్దంలో సమాజంలోని అసమానతులను సైతం ఎదిరించిన వీర వనిత మొల్లమాంబ అని పేర్కొన్నారు. పండితులకే కాకుండా పామరులకు అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని రచించి ప్రజలకు అందజేసిన కవయిత్రి మొల్ల మాంబ గొప్ప దార్శనికురాలని జేసీ కోనియాడారు.కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ మొల్లమాంబ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమం, శాలివాహన సంఘం ఏర్పాటు చేసిన మొల్ల జయంతి వేడుకల్లో భాగంగా కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. మొల్ల తనలోని కవితా చాతుర్యంతో ఐదు రోజుల్లోనే రామాయణాన్ని రచించి తెలుగులో మొదటి కవిత్రిగా ఘనత సాధించారని ఆయన పేర్కొన్నారు.

ఇటువంటి మహానుభావుల చేసిన సేవాలను నేటి తరానికి తెలిసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మొల్ల జయంతిని అధికారంగా చేయడం గొప్ప శుభ పరిణామం అని ఆయన తెలిపారు. శాలివాహన సంఘం వారికి ఏ ఇబ్బంది వచ్చినా తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానాని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిని కె.లిల్లీ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, జిల్లా పౌర సంబంధాల అధికారి డీ.నాగార్జున, కాకినాడ రూరల్ మండలం తహసిల్దార్ ఎస్ఎల్ఎన్ కూమారి,శాలివాహన సంఘం నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# పది పరీక్షలకు ఇన్విజిలేటర్లు ఎవరు?



**ఎస్.ఏ. లా? ఎస్జీటీ లా?**

**వై రామవరం, పెన్ పవర్, మార్చి 13 :** ఈనెల 17వ తేదీ నుండి జరగబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఇన్విజిలేటర్లుగా స్కూల్ అసిస్టెంట్ లా లేక ఎస్ జి టిలు వ్యవహరిస్తారో ఎంఈఓ ఆఫీస్ సిబ్బందికే తెలియని పరిస్థితి నెలకొందని అంటున్నారు.

మండలంలో డొంకరాయి, యార్లగడ్డ రెండు పరీక్షా కేంద్రాలు లో 230 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. డొంకరాయి పరీక్షా కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 20 మంది విద్యార్థులు, మంగంపాడు ఆశ్రమ ఉన్నత పాఠశాల నుండి 30 మంది విద్యార్థులు, డోంకరాయి ఆశ్రమ పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. యార్లగడ్డ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్ష కేంద్రంలోవై. రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను 12 మంది, జి టి డబ్ల్యూ ఏ జి హెచ్ ఎస్ యార్లగడ్డ నుండి 43 మంది, జి టి డబ్ల్యూ ఏ హెచ్ ఎస్ పనసలపాలెం నుండి 46 మంది, జి టి డబ్ల్యూ ఏ జి హెచ్ ఎస్ దాలిపాడు నుండి 33 మంది, కేజీబీవీ నుండి 17 మంది, వెదురు నగరం విశ్వహిందూ పరిషత్ హై స్కూల్ నుండి 13 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారు. ఇన్విజిలేటర్ల విషయమై ఎంఈఓ 1 కే తాత అబ్బాయి ధరను ఫోన్లో వివరణ కోరుటకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

# పండగలా జనసేన పార్టీ ఆవిర్భావ సభ నిర్వహిద్దాం.

**పెదపళ్ళ జనసేన పార్టీ కార్యకర్తలు**



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 13:**చిత్రాడ గ్రామంలో ఈనెల 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బండారు శ్రీనివాస్ సూచనలతో పెదపళ్ళ గ్రామంలోని రైతుభరోసా కేంద్రం నందు జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు కలిసి జనసేన పార్టీ ఆత్మీయ సన్నాహ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆవిర్భావ సభ ప్రాంగణానికి వెళ్లేలా తగు సూచనలు చేశారు.అనంతరం మాకిరెడ్డి బాబి,మొటిపల్లి సతీష్,జన సైనికులతో కలిసి జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ని ఆవిష్కరించి. పెదపళ్ళ గ్రామం నుంచి పెద్ద ఎత్తున జనసైనికులు తరలి వెళ్లాలని వారు కోరారు. ఆవిర్భావ సభ ప్రాంగణానికి చేరుకునేలా బండారు శ్రీనివాస్ నేతృత్యంలో బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ఎవరికి ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా త్రాగునీరు భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ. 11 ఏళ్ల జనసేన ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి నూరు శాతం స్ట్రైక్ రేట్ సాధించడంలో పవన్ కళ్యాణ్ సంకల్పం కీలకమైనదని తెలిపారు. జనసేన ఆవిర్భావ సభ ద్వారా పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నేడు జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ

# ఏర్పాట్లు పూర్తి..



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 13 :**జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభ శుక్రవారం చిత్రాడ గ్రామంలో జరుగనుంది. పార్టీ శ్రేణులు భారీ ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశారు. సుమారు నాలుగు లక్షల మంది దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వస్తారని అంచనా వేసి ఆ మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు.సభకు వచ్చే పవన్ కళ్యాణ్ అభిమానులు,పార్టీ కార్యకర్తలకు భోజన,వైద్య సేవలు అందించేందుకు విభాగాల వారీగా బాధ్యులను నియమించారు.సభ పిఠాపురం మండలంలోని చిత్రాడ గ్రామంలో జరుగనున్నందున పోలీసులు భద్రతా చర్యలలో భాగంగా ట్రాఫిక్ మళ్ళి%శీ%పు చేపట్టారు. ఇప్పటికే జనసేన మంత్రులు మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గత నాలుగు రోజులుగా కాకినాడలో మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది.

శుక్రవారం

మధ్యాహ్నం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయం నుంచి నేరుగా సభా ప్రాంగణానికి చేరుకుంటారు. ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తారు.అనంతరం కాకినాడ జేఎన్టీయూ అతిథి గృహంలో బస చేసి శనివారం ఉదయం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా మంగళగిరి వెళతారు.కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ అధికారం పంచుకున్నందున ఆవిర్భావ సభ ప్రాధాన్యత సంతరించుకుంది.సభకు హాజరయ్యే వాళ్ళకు కనిపించేలా పలు స్క్రీన్లను బారీ స్థాయిలో ఏర్పాటు చేశారు.

# హెల్పింగ్ హాండ్స్ బాధితురాలికి చేయూత



**కూనవరం,పెన్ పవర్,మార్చి 13.**కూనవరం మండలం టేకులబోరు గ్రామానికి చెందిన సూరం సీతారావమ్మ ఇటీవల ప్రమాదవశాత్తూ ద్విచక్ర వాహనం ఢీకొంది.ప్రస్తుతం ఆమె కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్ నందు వైద్యం పొందుతుంది.ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఆవుల రంజిత్ కుమార్ సూచన మేరకు ప్రధాన కార్యదర్శి కర్నాటి సాయి ప్రదీప్ వైద్య ఖర్చుల నిమిత్తం 1500 వందలు గురువారం నాడు ఆమె బంధువులకు అందజేశారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే ప్రభువులు. క్షేత్రస్థాయిలో సమస్యలన్నీ పరిష్కరిస్తాం.

**కె గంగవరం పెన్ పవర్ మార్చి 13:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే ప్రభువులని, వారి అభీష్టం మేరకే కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. మంత్రి సుభాష్ ఆదేశాల మేరకు రామచంద్రపురం నియోజవర్గంలోని గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని తక్షణం పరిష్కరించేందుకుగాను “మన గ్రామం -మన మంత్రి” (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) పేరుతో ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే కార్యక్రమంలో భాగంగా గురువారం బ్రహ్మపురి, మసకపల్లి, భట్లపాలిక, తాళ్లపోడి,పేకేరు గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి అనంతరం జరిగిన సమావేశాల్లో వాసంశెట్టి సత్యం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.తొలుత గ్రామాల్లో వివిధ శాఖల అధికారుల సమక్షంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బ్రహ్మపురి, మసకపల్లి గ్రామాల్లోని పలువురు ప్రజలు తమ గ్రామంలో వేసవి కాలంలో తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నామని, స్మశాన వాటికల్లో సౌకర్యాలు లేవని, సిసి రోడ్లు నిర్మించాలని, డ్రైన్ ల పూడికలు తీయించాలని తమ సమస్యలు విన్నవించారు.అలాగే భట్లపాలెం గ్రామంలో జరిగిన సమావేశంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు హాజరై సమస్యలు తెలియజేశారు.త్రాగునీటి సమస్యకు తక్షణం పరిష్కారం చూపించాలని, విద్యుత్ లో వోల్టేజ్ సమస్య, గృహ నిర్మాణం కోసం రుణాలు మంజూరు, ఆక్రమణలకు గురైన మంచినీటి చెరువును పరిరక్షించాలని కోరుతూ పలువురు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఆయా గ్రామాలకు సంబంధించిన సమస్యలపై అధికారులు అంచనాలు రూపొందించి ఇస్తే, మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలన్నీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.మంత్రి సుభాష్ శాసనసభ సమావేశాల్లో బిజీగా ఉన్నందున మంత్రి సుభాష్ తరఫున ప్రతినిధిగా హాజరైనట్లు చెప్పారు. తక్షణం మంచినీటి సమస్యను పరిష్కరించే దిశగా మంత్రి సుభాష్ తక్షణ చర్యలు గైకొంటారని వివరించారు. భట్లపాలిక గ్రామానికి జల జీవన్ మిషన్ ద్వారా రూ.1 కోటి రూపాయల నిధులు మంజూరయ్యా అని, ఇవి కాకుండా ఇప్పటికే రూ. 25 లక్షలతో పనులు చేపట్టామని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వివరించారు. లో వోల్టేజ్ సమస్యను కూడా పరిష్కరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు.జగనన్న కాలనీల్లో జరిగిన అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చాలని కూటమి నాయకులు రవ్వా నాగభూషణం కాటే సుబ్రహ్మణ్యంలు సభలో




ఫిర్యాదు చేశారు.సమస్యలన్నీ పరిష్కరించేదుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగానే కాకుండా, “సత్యం వాసంశెట్టి ఫౌండేషన్” ద్వారా నిరుపేద విద్యార్థుల చదువుకు, నిరుద్యోగులకు ఉపాధి కల్పన, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మెరుగైన చికిత్స కోసం మంత్రి సుభాష్ వ్యక్తిగతంగా సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు జీవనోపాధి కోసం కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేస్తుందని ఆ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సత్యం కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులు,ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య సేవలు వినియోగించుకోవాలి.

డిప్యూటీ డైరెక్టర్ బి.గణపతి రావు, ఏడిలు డా. అనిత, డా. ప్రశాంతి.

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 13:**పాడి రైతులు ఉచిత పశు వైద్య సేవలు వినియోగించుకోవాలని మండపేట ఎస్ఏహెచ్డిసి డిప్యూటీ డైరెక్టర్ బి.గణపతిరావు, ఆలమూరు ఏడి డా. ఎల్.అనిత, మండపేట ఏడి డా. ఎస్.ప్రశాంతి అన్నారు. మండలంలోని మడికి శివారు చిలకలపాడు వినాయకుని గుడి సమీపంలో మండపేట ఎస్ఏహెచ్డిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య ఆరోగ్య రక్షణ శిబిరాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పశుసంతతి పురోభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ పశు వైద్య శిబిరంలో సుమారు 100 పశువులకు అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ తో గర్భ నిర్ధారణ, గర్భకోశ సంబంధిత వ్యాదులు వంటి వాటికి వైద్యులు ప్రత్యేక పరీక్షలు చేశారని వారు తెలిపారు.అలాగే గాలికుంటు వ్యాధి నివారణకు, వివిధ జంతువులకు సోకే వ్యాధులకు సంబంధించి నిరోధక టీకాలు వేసి సలహాలు సూచనలు అందజేశారు. ఇందులో భాగంగా మండపేట నుంచి15 మంది ట్రైనీ వైద్యులు పాల్గొని ప్రత్యేక వైద్య సేవలు అందజేశారు.అనంతరం పాడి రైతులకు వారంతా పశువుల ఆరోగ్య రక్షణకు సంబంధించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దొండపాటి సుబ్బరాజు, కొత్తపల్లి నగేష్, కొత్తపల్లి కృష్ణ, ఈదల రమేష్, పాలూరి బుల్లబ్బాయి, పశు వైద్యులు డాక్టర్ డి.వినోద్ కుమార్, డాక్టర్ జి.భాను ప్రసాద్, మండపేట పశు వైద్యులు డాక్టర్ ఏజిఎన్వి ప్రసాద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రుణాలు రద్దు చేయాలి.

- అపార్ట్మెంట్ లు అప్పగించాలి.
- టిడ్కో పై చట్ట సభలో గళమెత్తిన ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 13 :**టిడ్కో రుణాలు రద్దు చేయాలని తక్షణమే అపార్ట్మెంట్లు లబ్ధిదారులకు అందజేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు డిమాండ్ చేశారు.
టిడ్కో అపార్ట్మెంట్లపై అసెంబ్లీలో గురువారం మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గళం ఎత్తారు.
గడిచిన ఐదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం టిడ్కో లబ్దిదారులను మోసం చేసిందన్నారు.
95 శాతం పూర్తి అయిన ప్లాట్లను కూడా లబ్దిదారులకు అప్పగించలేదని పేర్కొన్నారు. లబ్దిదారుల పేరిట లోన్లు తీసుకుని ఆ సొమ్ములను దారిమల్లించారనీ ఆరోపించారు.టిడ్కో ఋణాలు రద్దుచేసి, లబ్దిదారులకు ప్లాట్లు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అప్పట్లో ఏపీ లోనే మొట్టమొదట గా మండపేట లో 4064 ఇళు ్ళ మంజూరు అయ్యాయన్నారు. తర్వాత 2064 మొత్తం 6,140 మంజూరు అయ్యాయని సభ దృష్టి కి తీసుకువచ్చారు. 2019 నాటికి మండపేట లో 95 శాతం పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటి కి కనీసం మూడు వేల ప్లాట్ లు కూడా అప్పగించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి తొమ్మిది నెలలు అయిందన్నారు. ప్రతి లబ్ధిదారులు ఎంతో ఆందోళన తో ఎప్పుడిస్తారని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. 2016 లో లబ్ధిదారులు, లక్ష, రు 50 వేలు చెల్లించారని వీరికి ఇప్పటి వరకు వడ్డీ, అద్దె రూపేణా భారం ఒక్కరికీ లక్షలు వరకు పెరిగిందని వివరించారు. వైసిపి రుణాలు రద్దు చేస్తామని చెప్పి రూ 500 వారికి మాత్రమే రద్దు చేసిందన్నారు. ముఖ్యంగా వీటిపై రుణాలు తెచ్చుకుని వైసిపి ప్రభుత్వం వేరే దానికి వాడుకున్నారని విమర్శించారు. కాగా లబ్ధిదారులకు బ్యాంక్ నోటీసులు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తక్షణమే రుణాలు రద్దు చేయాలని కోరారు.

# ఘనంగా జాతీయ సైన్స్ ఎక్సిబిషన్




**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 13:**మండలంలోర్యాలి గ్రామంలో సాంగ్ అఫ్ జాయ్ స్కూల్ నందు గురువారం ఘనంగా సైన్స్ ఎక్సిబిషన్ కార్యక్రమం నిర్వహించారు .కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్ట్ లు అందరిని ఆకట్టుకున్నారు. నేషనల్ సైన్స్ డే - 2025 సందర్భంగా ఈ కార్యక్రమాన్ని స్కూల్ యాజమాన్యం నిర్వహించారు. విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్ట్ లను చూసి స్కూల్ డైరెక్టర్ పి. ఎస్ . రెడ్డి జయపాల్ విద్యార్థులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో సాంగ్ అఫ్ జాయ్ స్కూల్ డైరెక్టర్ పి. ఎస్ రెడ్డి జయపాల్, కరెస్పాండంట్ ప్రవీణ్ పలనాటి, ప్రధానోపాధ్యాయురాలు గ్రేస్ సుష్మ స్కూల్ స్టాఫ్ పాల్గొన్నారు. సైన్స్ ప్రాజెక్ట్ లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు ఆహ్వానం

## ఎంపీడీవో రాజు.



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 13:**ఈనెల 22 లోపు స్వయం ఉపాధి పథకాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిఎల్పిఓ ఎంపీడీవో ఐ.రాజు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందగా మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. 2024 - 25 ఏడాదికి గాను వెనుకబడిన తరగతులు ఆర్థికంగా వెనుకబడిన వివిధ సామాజిక వర్గాల వారికి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో బి ఫార్మసీ, డి ఫార్మసీ విద్యార్హత ఉన్న యువత తో పాటుగా బట్టలు అల్లిక, కమ్మరి, కుమ్మరి, మేదర వంటి సామాజిక వర్గాల సంక్షేమం కోసం సబ్సిడీ లోన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కాపు సామాజిక వర్గం వారికి ఎం.ఎస్.ఎం.ఇ పథకం ద్వారా చిన్న పరిశ్రమలు స్థాపించుకొనుటకు సబ్సిడీ లోన్లు మంజూరు కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అలాగే పైన తెలిపిన తరగతుల మహిళల అభ్యున్నతి కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి ఉచితంగా మిషన్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు 18 నుంచి 50 ఏళ్ల లోపు వయసు వారికి, ఆధార్ కార్డు, మొబైల్, వైట్ రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం ఉండాలన్నారు.అర్హులైన అభ్యర్థులు మీసేవ ద్వారా గాని, స్థానిక సచివాలయంలో గాని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనుమానాల నివృత్తి కోసం మండల పరిషత్ కార్యాలయంలో సాంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్ పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధులతో జాగ్రత్తలు పాటించాలి.



**మండపేట. పెన్ పవర్. మార్చి 13:** దీర్ఘ కాలం వ్యాధులు తో బాధపడుతున్న వారు జాగ్రత్తలు పాటించాలనీ పి ఎం పి అసిసియేషన్ జిల్లా అధ్యక్షులు కొన సత్యనారాయణ పేర్కొన్నారు.ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం బొల్లినేని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వి సుధాకర్ నెఫ్రాలజిస్టు (కిడ్నీ వైద్యులు) మండపేట పావని స్కానింగ్ సెంటర్ కు విచ్చేశారు. ఈ సందర్భంగా పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పీఎంపీ అధ్యక్షులు కోన సత్యనారాయణ అధ్యక్షతన డాక్టర్ సుధాకర్ ను సత్కరించారు. కోన మాట్లాడుతూ మూత్రపిండాలు పట్ల అందరూ అవగాహన కల్గిఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా డయాబెటిక్, రక్తపోటు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు కచ్చితంగా చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. లేదంటే వారికి కిడ్నీ పనితీరు కోల్పోయి కిడ్నీ సమస్యలు బారినపడే అవకాశం వుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ఇరవాడ రవికుమార్, పుత్సలకాశీ,గీశాల కృష్ణమూర్తి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో ముద్రగడ పర్యటన- దళే చిట్టిబాబుకు పరామర్శ





**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 13 :** మండలంలోని పెదశంఖర్లపూడి గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు దళే చిట్టిబాబు ను ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చిట్టిబాబు త్వరగా కోలుకోని పార్టీకి సేవలందించాలన్నారు. గ్రామంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# ఆలమూరులో ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 13:**సామాన్యులకు అర్థమయ్యే రీతిలో, అచ్చ తెలుగు నుడికారంతో రామాయణాన్ని రచించి ప్రజలకు అందజేసిన కవయిత్రి "మొల్లమాంబ" గొప్ప దార్శనికురాలని ఆలమూరు మండల శాలివాహన సంఘం అధ్యక్షులు మల్లవరపు మల్లేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆమె కుమ్మరుల ఆడపడుచు కావడం తమ అదృష్టం అన్నారు. ఆలమూరు లో గురువారం మండల శాలివాహన సంఘం అధ్యక్షతన మొల్లమాంబ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు వంటిపల్లి పాపారావు, వంటిపల్లి సతీష్, ఈదల నల్లబాబులతో పాటు పలువురు హాజరై మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణాన్ని సరళంగా రచించి శ్రీకృష్ణదేవరాయల మన్ననలు పొందిన కవయిత్రి మొల్ల జీవితం అందరికీ ఆదర్శమన్నారు. తెలుగు కవితా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందడంతో పాటు నాటి సమాజంలో నెలకొన్న లింగ, కుల వివక్షతలను బద్దలు కొట్టి చరిత్రలో చిరస్థాయిగా మొల్లమాంబ నిలిచిందని కొనియాడారు. ఈ జయంతి వేడుకల్లో భాగంగా విద్యార్థులకు స్వీట్స్, పెన్నులు, పరీక్షల అట్టలు పంచారు. కార్యక్రమంలో రామానుజుల శేషయ్య,గంగుల వీరబాబు,కడియాల శ్రీను,ఈదర రాంబాబు, గంగుల రామ్ కుమార్, వై వి వి రమణ, మండల శాలివాహన సంఘ గౌరవ అధ్యక్షుడు పేరూరి త్రిమూర్తులు, జిల్లా సహాయ కార్యదర్శి అంబటి వీరబాబు, పసలపూడి మెహర్, వీరన్న, సత్యనారాయణ, మండ ఫణీంద్ర, పాండ్రాకుల సత్యనారాయణ,నాగసురేష్,గణేష్,అమరనాథ్, మల్లవరపు నాగేశ్వరరావు, ఏడిద సత్యనారాయణ, కాపా శ్రీను, ఏలూరి సత్యనారాయణ, గ్రామ మరియు మండల శాలివాహన సంఘం సభ్యులు, మహిళలు హాజరయ్యారు.

# చలో పిఠాపురం పోస్టర్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 13:** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ మహాసభను విజయవంతం చేయాలని నాయకులు కార్యకర్తలకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు. గురువారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చలో పిఠాపురం పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురంలో 14వ తేదీన జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి జయకేతనం నామకరణం చేసినట్లు ఆయన తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి నాయకులు ,కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. పోలవరం నియోజకవర్గం నుండి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, నాయకులు కృష్ణ ,వెంకటకృష్ణ, దుర్గారావు, నాని, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# సోము వీర్రాజు ను కలిసిన మండపేట బిజెపి నాయకులు.



**మండపేట. పెన్ పవర్. మార్చ్ 13 :**రాష్ట్రంలో 2 వ సారి భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ గా ఎన్నికైన పూర్వ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు సోము వీర్రాజు ను మండపేట నియోజక బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాజమండ్రి లోని సోము స్వగృహం వద్ద కలిసి ఆయన్ని సత్కరించారు. మండపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు కోన సత్యనారాయణ,వల్లభనేని రవీంద్రబాబు,కంకటాల మురళీకృష్ణ,చుండ్రు భార్గవ్ సాయిరామ్ చౌదరి, యరగతపు అమ్మన్న, సందక వి వి సత్యనారాయణ,ముత్యం మణికంఠసాయి, కొత్త కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మురళిరాజు




**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 13 :**మండలంలోని అన్నవరంలో జరుగుతున్న ధర్మవరం గ్రామానికి చెందిన జువ్వల శ్రీను కుమార్తె వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ & ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముదునూరి సీతారామరాజు , కోలా తాత బాబు , చేకూరి ప్రసాద్ రాజు , జువ్వల దొరబాబు , దాడి పుత్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి యూనియన్ సాయం.

**మండపేట. పెన్ పవర్. మార్చి 13:**మండపేట నియోజక వర్గ ప్రేవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి సాయం అందజేశారు.మండపేట మండలం
ద్వారపూడి లో ఇటీవల ప్రమాదవశాత్తు తణుకు దుర్గ బాబు మృతి చెందారు. యూనియన్ తరపున అతని తండ్రి కి రు 40,500లు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు గుండు వెంకట మురళి, తోటకూర సుబ్బారావు, జున్నూరి ధర్మారావు, అనుపోజు వీర వెంకట దుర్గా ప్రసాద్ లు పాల్గొన్నారు.
రవితేజ సానిటరీ అధినేత వర్రే రవితేజ రు 10 వేలు యూనియన్ కు సాయం చేసిన విషయం విదితమే.ఎలక్ట్రికల్ యూనియన్ వర్కర్స్ రు 30,500, రవితేజ ఇచ్చిన రూ 10 వేలు కలిపి మొత్తం రూ 40,500 అందజేసినట్లు యూనియన్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు తెలిపారు.



## విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 13**ఆలమూరు మండలం సంధిపూడి గ్రామంలోని ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సంధిపూడి గ్రామానికి చెందిన సూరపురెడ్డి సతీష్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ ను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో సంధిపూడి సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు పాల్గొనగా వారిచేత విద్యార్థులందరికీ స్టీల్ వాటర్ బాటిల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్య కారకమైన ప్లాస్టిక్ బాటిల్ కంటే పర్యావరణ సహిత స్టీల్ వాటర్ బాటిల్ వాడడం ఆరోగ్యకరం అన్నారు. ప్లాస్టిక్ బాటిల్ లో ఉంచిన నీరు కలుషితమై విషపూరితంగా అవుతుందని. ప్లాస్టిక్ బాక్సుల్లో ఉంచిన ఆహారాన్ని తినడం వల్ల. క్యాన్సర్ వంటి ప్రాణాంతకర వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉందని ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను వారు వివరించారు. అనంతరం స్టీల్ వాటర్ బాటిల్స్ అందించిన దాత సూరపరెడ్డి సతీష్ ను వారు అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ శ్రీ గుత్తుల దుర్గాప్రసాద్, వైస్ చైర్మన్ ముచ్చర్ల రత్నకుమారి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు బి లోకేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తారు రోడ్డు పరిశీలించిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 13:**కూటమి ప్రభుత్వంలో ఏజెన్సీ గ్రామాలలో సిసి రోడ్లు, తారు రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. గురువారం బర్రింకలపాడు లో తారు రోడ్డును పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బరింకలపాడు నుండి వంకవారి గూడెం, దాట్లవారిగూడెం, మడకం వారి గూడెం మీదుగా దర్భ గూడెం వరకు తారు రోడ్డు పనులు దాదాపుగా పూర్తి అయినట్లు తెలిపారు. సుమారు మూడు కోట్ల 60 లక్షల రూపాయలతో ఈ రహదారి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. గతంలో ఈ రహదారుల గుండా వాహనాలు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురి అయ్యేవారని అన్నారు. ఈ రహదారిపై రాళ్లు పైకి లేసి గోతులమయంతో ఉండడంతో వాహనదారులు నరకయాతన పడేవారు అని అన్నారు. ఈ ప్రభుత్వంలో ఈ రహదారికి మోక్షం రావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వంలోనైనా ఏజెన్సీ గ్రామాలలో సిసి రోడ్లు, తారు రోడ్లు అభివృద్ధి చెందుతున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జనసేన ఆవిర్భావ సభకు హాజరు అవ్వాలని ప్రజలకు ఆహ్వానం



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 13:** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు జగ్గంపేట నుంచి భారీ సంఖ్యలో హాజరవ్వాలని జనసేన ఆవిర్భావ సభ జగ్గంపేట నియోజకవర్గం కోర్డినేటర్లు గాంధీ, శ్యాంసుధాకర్, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గురువారం ప్రచారం నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాలు తిరిగి ప్రజల్ని ఆహ్వానిచడం జరిగింది. సభకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 27 మందికి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ




**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 13:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ 27మందికి సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా, స్థానిక ఎమ్మెల్యే, జ్యోతుల నెహ్రూ సిఫార్సులతో తున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైంది. ఆరు నెలల కూటమి ప్రభుత్వం కాలంలో నియోజకవర్గంలోని అనేక మందికి సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరులో జ్యోతుల నెహ్రూ కృషి చేశారని నవీన్ అన్నారు. ఈ మేరకు జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, గోకవరం, కిర్లంపూడి మండలాలకు సంబంధించి 27 మందికి 25,22,204 రూపాయలు చెక్కులను బాధితులకు అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, వీరంరెడ్డి కాశిబాబు, ఉంగరాల రాము, నీలం శ్రీను, దేవరపల్లి మూర్తి, రేఖ బుల్లిరాజు, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, కోడూరి సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజి, ముత్యాల సత్యనారాయణ, సూరిశెట్టి వెంకట శివ, బీసెట్టి సూరిబాబు, కాకిలేటి రాయుడు, బాలకృష్ణ, ఆ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ భవానీ శంకర్ సేవలు అద్వితీయం..,ఆచరణీయం





- కొవిడ్ టైంలో అందించిన సేవలు మరువలేనివి.
- బదిలీ అయిన డాక్టర్ శంకర్ కు ఘన వీడ్కోలు.

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 13:**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలం లోనున్న పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత ఐదేళ్లుగా సేవలు అందించిన వైద్యాధికారి పి.భవానీ శంకర్ ప్రజలకు అందించిన సేవలు అద్వితీయం, ఆచరణీయం, నిరుపమానమని అఖిలపక్ష పార్టీ నేతలు గారపాటి త్రిమూర్తులు, సలాది నాగేశ్వరరావు, సంగీత సుభాష్,తోట భవానీ వెంకటేశ్వర్లు, నెక్కంటి సూర్య ప్రకాశరావు, నల్లా వెంకన్న అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డి.సాయికిషోర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ యేడిద సత్యశ్రీ మెహర్ ప్రసాద్ అధ్యక్షతన వైద్యారోగ్య సిబ్బంది గురువారం ఇటీవల రాజమహేంద్రవరం బదిలీపై వెళ్ళిన పూర్వపు వైద్యాధికారి భవానీ శంకర్ వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఈసమావేశానికి హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ విద్యాధికారుగా భవానీ శంకర్ అందించిన వైద్యసేవలను కొనియాడారు. కొవిడ్-19 సమయంలో అప్పటి వైద్యాధికారిగా పనిచేసిన భవానీ శంకర్ ప్రాణాలను సైతం లెక్క వేయకుండా రోగులకు సరైన చికిత్సను అందించి సకాలంలో వ్యాక్సిన్ వేసి అనేక మందికి ప్రాణదానం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అలాగే ఆస్పత్రి అభివృద్ధికి స్థానిక నేతలతో కలిసి విశేష కృషి చేశారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేసిన కాలంలో అందించిన వైద్య సేవలు పరిసర ప్రాంతాల ప్రజలకు చిరకాలం గుర్తుండిపోతాయని వారు పేర్కొన్నారు.

**ప్రజల ఆదరణ మరువలేను**

పెదపళ్ల వైద్యాధికారిగా పనిచేసింది కొద్ది కాలమే అయినా ప్రజలు అందించిన సంపూర్ణ సహకారం మరువలేనిదని పూర్వపు వైద్యాధికారి భవానీ శంకర్ అన్నారు. బదిలీపై వెళ్ళిపోయి నెలలు గడుస్తున్నా తనను గుర్తించుకొని ఆత్మీయ సత్కారం అందించిన రాజకీయ నేతలకు, వైద్యారోగ్య సిబ్బందిని చిరకాలం రుణపడి ఉంటానన్నారు. అనంతరం అఖిలపక్ష పార్టీ నేతలు, వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి శాలువా కప్పి మెమోంటో ను బహుకరించి ఘన సత్కారం చేసారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఏవివి రాజా అక్కుల, సూపర్వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.ఉమ, హెల్త్ అసిస్టెంట్ వి.సుబ్బారావు, ఆర్ .నాగేశ్వరరావు.టి.రామన్, ఏ సత్యనారాయణరావు, కెవివిఎస్ఎన్ రావు, ల్యాబ్ టెక్నీషియన్ పి.రాజా రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై శిక్షణా కార్యక్రమం





**కాజులూరు,పెన్‌పవర్,మార్చి13**ఃదాళ్వా పంట ధాన్యం కొనుగోలు పై శిక్షణా కార్యక్రమం కొనుగోలు సిబ్బందికి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల సిబ్బందికి,వ్యవసాయ సహాయకులకు,వీఆర్వోలకు జిల్లా సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్ టెక్నికల్ టీం దుర్గా ప్రసాద్,సురేష్‌లు దాన్యం కొనుగోలు యాప్ మీద,నాణ్యతా ప్రమాణాలల గుర్తింపుపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్,వీఆర్వోలు ఎం.ఈ.వివి సత్యనారాయణ,ఎస్వీ గనికమ్మ,కట్టా వరలక్ష్మి,కె.సత్యనారాయణ, ఆర్. రాయుడు,శ్రీనివాస్, ఎస్. శ్రావణికుమారి,వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి - ఎంపీపీ సత్యనారాయణ




**గోపాలపురం, నియోజకవర్గ పెన్ పవర్, మార్చి 13.**మండలాన్ని అభివృద్ధి పథంలో నిలపడానికి అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరమని గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండలం లోని ఎంపీటీసీలు జడ్పిటిసి సర్పంచ్ లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సక్రమంగా సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజా అవసరాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ఈ నిధులను వినియోగించుకోవాలన్నారు. ముందుగా గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నాయి అనేదానిపై అవగాహన కల్పించుకోవాలన్నారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ శిక్షణ తరగతి కార్యక్రమంలో సర్పంచ్లు ఎండపల్లి శేఖర్ బాబు, ఇళ్ల శ్రీరామమూర్తి, పటాన్ అన్సర్ భాష, చిలక లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు

## కాలు ఆపరేషన్ కోసం బాధితునికి' కంబాల' లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



**గోకవరం పెన్ పవర్ మార్చి13:** రోడ్డు ప్రమాదంలో కాలుకు తీవ్ర గాయాలైన ఓ బాధితుడికి ఆపరేషన్ కోసం విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని కామరాజుపేట గ్రామానికి చెందిన వీరవల్లి విష్ణు, వీరవల్లి శ్రీనివాసు అనే తండ్రి, కొడుకులు గత ఏడాది బైక్ పై వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. ఇందులో విరవల్లి విష్ణు కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుంచి కూడా ఆయన కాలుకు సరైన చికిత్స అందలేదు. కాలు మెరుగు పడడానికి హైదరాబాద్ తరలించి చికిత్స అందించాలని వైద్యులు తెలిపినట్లు బాధితులు తెలిపారు. ఆపరేషన్ కోసం సహాయం చేయాలని బాధితులు కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి కోరగా, సహాయం అందజేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా గురువారం గోకవరం తంటి కొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద లక్ష రూపాయలు నగదును కంబాల శ్రీనివాసరావు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, దేశాల నరేష్, పసల గణేష్, అర్జున్, కరణం కోటేశ్వరరావు, పెనుగంటి సురేష్, కందిగట్ల మూర్తి, అంబటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ ఐ గా తిరుమల రావు



**అల్లవరం, పెన్ పవర్, మార్చ్ 13:** అల్లవరం సబ్ ఇన్ స్పెక్టర్ గా తిరుమల రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.అసాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మధ్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కు శు భాకాంక్షలు తెలిపారు ఇక్కడ ఇదివరకు పని చేసిన ఎస్ఐ హరీష్ కుమార్ వి ఆర్ లో ఉన్నారు.

## కడియాలమ్మకు కుంకుమ పూజలు చేసిన జనసేన నేతలు



**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 13.** పిఠాపురంలోని చిత్రాడలో శుక్రవారం జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ మహోత్సవం దిగ్విజయంగా జరగాలని కోరుతూ దేవరపల్లిలోని గ్రామ దేవత అయిన కడియాలమ్మ అమ్మవారికి జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు ఆధ్వర్యంలో నేతలు ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు విష్ణుభట్ల రామారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించారు. జన సైనికులను వీర మహిళలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ జనసేన ప్లీనరీ సమావేశం విజయవంతం కావాలని అమ్మవారిని కోరుకున్నారు. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముందు ముందు మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలపాలని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం సమావేశం ఉద్దేశించి సుమన రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల జనసైనికులు వీర మహిళలు దేవరపల్లి సకాలంలో తరాలి రావాలన్నారు. ప్రతి మండలానికి రెండు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. దేవరపల్లి నుండి బస్సులు, ద్విచక్ర, వాహనాలు కార్లలో అంతా ర్యాలీగా వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు దాసరి శేషారావు, మాధవరపు వెంకటేశ్వరరావు, పసుపులేటి శివనాగ ప్రసాద్, సూరిశెట్టి బాలు, దుగ్గిన గంగాధరరావు, జాజిమొగ్గల శ్రీనివాసరావు, కవల సీతారత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## 20 లీటర్ల నాటు సారా తో ఒకరు అరెస్టు




**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 13:**ఆలమూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆలమూరు మండలం నర్సిపూడి లో నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల నాటు సారా తో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఐడి నాగేశ్వరరావు తెలిపారు. నాటు సారా విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి నిర్వహించగా నర్సిపూడికి చెందిన గుత్తుల సుబ్బారావు అనే వ్యక్తి వద్ద 20 లీటర్లు నాటు సారాను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి ఆలమూరు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి ఆయనకు 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ రాంబాబు తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో గాయపడ్డ లేగ దూడ





**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 13.** మండలం ముఖ్య కేంద్రమైన గోపాలపురంలో కుక్కల స్వైర విహారం రోజురోజుకు పెరుగుతూనే ఉంది. గ్రామ సింహాలుగా చెప్పబడే ఈ కుక్కలు గ్రామాల్లో విచ్చలవిడిగా చంచరిస్తూ కనిపించిన వారిని కరుస్తున్నాయి. మండలంలోని ఆయా గ్రామాలలో ఈ కుక్కల సంఖ్య గతంలో ఎన్నడూ లేని విధంగా విపరీతంగా పెరిగిపోయిందని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని ప్రధాన రహదారులు ప్రక్కన పడుకుని ఉన్న ఈ కుక్కలు రహదారి వెంబడి ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, కారు నడిపే వారి వెంట ఒక్కసారిగా పరుగుపె డుతూ భయోందోళనలకు గురిచేస్తున్నాయి. ఇటీవల పెద్దగూడెంలో సుమారు ఆరుగురు చిన్న పెద్ద వయసుల వారిని కుక్కలు కరచి గాయపరచిన విషయం తెలిసిందే. అయితే పశు వులపై సైతం ఇవి దాడి చేస్తున్నాయి. గతంలో పొలాలకు వెళ్లి అక్కడ ఉన్న పశువుల దూడలను కలిసి గాయపరిచి చంపేసిన సంఘటనలు సైతం ఉన్నాయి. అదే తరహాలో స్థానిక విద్యుత్ సబ్స్టేషన్ వద్ద కట్టేసి ఉన్న నలిపల్లి సూరి బాబుకు చెందిన లేగ దూడను కుక్కలు కలిసి గాయపరిచాయి. చెవులు, కాళ్లు, మెడ భాగాలలో కుక్కలు కరిచాయి. లేక దూడ పరిస్థితి విషమంగా ఉండడంతో యజమాని సూరిబాబు దానికి వైద్యం చేయించినట్లు చెప్పారు. దగ్గరుండి వివిధ రకాల ఆహార పదార్థాలను పెట్టి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుకున్నామని సూరిబాబు చెబుతున్నారు. కుక్కల బెడద నుండి పశువులను, మనుషులను కాపాడాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే గ్రామాల్లో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ కనిపించిన వారిని కనిపించినట్లు కరుస్తున్నాయి అన్న విషయాన్ని పెద్దగూడెం వాసులు స్థానిక పంచాయతీ అధికారులకు సమాచారం అందించారు. కుక్కల బెడద నుండి కాపాడాలని కోరారు. అయినా ఇప్పటికీ ఏ రకమైన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత పంచాయతి అధికారులుస్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మొల్ల చిత్రపటానికి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 13 :**తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి, అంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలుగువారు గర్వించదగ్గ కవయిత్రి ఆతుకూరి మొల్ల అని ఆమె రచించిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రసిద్ధికెక్కింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన భాస్కరరావు, అదనపు ఎస్పీ ఏఆర్ శ్రీనివాసరావు,ఈడీపీవో కాకినాడ ఏ ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్,ఎస్డీపివో పెద్దాపురం శ్రీహరి రాజు, డీఎస్పీ ఏ ఆర్ శ్రీహరి రావు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ హయాంలో.పేదవారికి పెద్ద పీట వేశాం.



**పెన్షన్ల ఏరివేత పై ధ్వజం.**

**శాసన మండలి లో తోట త్రిమూర్తులు గళం.**

**మండపేట. పెన్ పవర్.మార్చ్ 13:**వైఎస్ జగన్ ముఖ్య మంత్రి గా ఉన్నప్పుడు కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత తమదని మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు.శాసన మండలిలో గురువారం ఆయన తన గళాన్ని వినిపించారు.రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల ఏరివేతకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఈ సందర్భంగా ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నిరుపేదలకు అవసరమైన అందరికీ పెన్షన్లు మంజూరు చేసిన ఘనత వైయస్ జగన్ కు దక్కుతుందన్నారు. కులం చూడం, మతం చూడం, పార్టీ చూడం అంటూ తమ అధినేత పేదరికమే అర్హతగా ప్రభుత్వ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. కాగా కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల జరిగిన టిడిఎల్పి సమావేశంలో వైఎస్ఆర్సిపి కి చెందిన వారికి ఎలాంటి ఉపకారం చేయొద్దంటూ బహిరంగంగా ప్రకటనలు చేయడం దేనికి సాంకేతమని ఆయన ప్రశ్నించారు. అర్హతను పక్కనపెట్టి రాష్ట్రంలో వైసీపీకి చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానుల పెన్షన్లను రద్దు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై తమ పార్టీ పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు. పార్టీ కానివారికి సాయం చేయొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారన్నారు. 2019 నుండి 2024 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షలు పించనులు పంపిణీ చేసిన ఘనత తమ వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. 2014 నుండి 2019 వరకు టిడిపి హయాంలో ఎన్ని పించన్లు వున్నాయని సభలో ప్రశ్నించారు. తాము ప్రతి ఏడాది ఫించన్ ల కోసం రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో రూ 32 వేల కోట్లు పెడితే ప్రస్తుత బడ్జెట్ లో రూ 27 వేల కోట్లు పెట్టారని ద్వజమెత్తారు. సుమారు 3 లక్షల మంది పించన్లు నిలిపివేస్తున్నారని తమ వద్ద సమాచారం వుందన్నారు. గతంలో వికలాంగులకు అన్ని పరీక్షలు చేసిన అనంతరమే సర్టిఫికెట్ ఇచ్చి పించన్లు ఇచ్చారన్నారు. ఇపుడు వీరికి రి వెరిఫికేషన్ పేరిట తిరిగి సర్వే చేయడం పట్ల వికలంగుల్లో ఆందోళన నెలకొన్న పరిస్థితి వుందన్నారు. వైఎస్ఆర్ అయితే తీసేయండి అంటూ గ్రామాల్లో ప్రచారం చేస్తున్న పరిస్థితి సభ దృష్టి కి తెచ్చారు.కులం,మతం, పార్టీ ప్రాతిపదికన కాకుండా పేదరికమే కొలమానం గా పించన్లు ఇవ్వాలని సభాపతి ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## అడబాల కు అభినందనలు



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 13 :**జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న పార్టీ నగర శాఖ ఉపాధ్యక్షులు,దిశ కమిటీ సభ్యులు అడబాల సత్యనారాయణ ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఘనంగా సత్కరించారు.స్థానిక జనసేన పార్టీ కంట్రోల్ రూమ్ లో జరిగిన కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల అడబాలను సత్కరించారు. పార్టీకి పూర్తిస్థాయి సేవకుడిగా తాను అందిస్తున్న సేవలను గుర్తించి సత్కరించినందుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ, శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్, జిల్లా పార్టీ అధ్యక్షులు తుమ్మల బాబు, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ ,కార్యాలయం నిర్వాహకులు వి ఎస్ కే చక్రవర్తికి అడబాల కృతజ్ఞతలు తెలిపారు.

## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు దంపతులు





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 13:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న చందన వెంకటేశ్వర స్వామి అలివేలుమంగా పద్మవతి సమేతంగా కొలువై ఉన్న స్వయంభు క్షేత్రానికి గురు వారం బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు దంపతులు ఏడు వారాల వెంకన్న దర్శించుకున్నారు. వీరిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.అనంతరం ఆలయ అధికారి వెంకన్న చిత్ర పటాన్ని సోమ్ వీర్రాజు దంపతులకు అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయండి




**గోకవరం పెన్ పవర్ మార్చి 13:**నేడు పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవం సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ గోకవరం టౌన్ యూత్ అధ్యక్షుడు దోసపాటి సుబ్బారావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన జనసైనికులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఎంతో కష్టపడి,ఎన్నో అవమానాలను ఎదుర్కొని ఎన్నో పోరాటాలు చేసి నేడు విజయం సాధించి నిలబడ్డామని ఆయన అన్నారు.మన జనసేనాని ఉప ముఖ్యమంత్రి హోదాలో హాజరవుతున్న మొట్టమొదటి పార్టీ ఆవిర్భావ సభ కాబట్టి ప్రతి ఒక్క జన సైనికుడు ఈ జనసేన పార్టీ ఆవిర్భావ, విజయోత్సవ సభకు హాజరై విజయవంతం చేయాలని గ్రామ జనసైనికులకు పిలుపునిచ్చారు. సభకు విచ్చేసే ప్రతి ఒక్క మిత్రుడు నియమ, నిబంధనలు పాటిస్తూ సభలో పాల్గొని, అనంతరం క్షేమంగా ఇంటికి చేరే విధంగా క్రమశిక్షణ కలిగి ఉండాలని జనసైనికులకు దోసపాటి సుబ్బారావు సూచించారు.

# 23 వ డివిజన్ లో సమస్యలు పరిష్కరించాలి

**సిపిఎం ప్రజా చైతన్య యాత్ర డిమాండ్**



**కాకినాడ,పెన్ పవర్ మార్చి 13**: కాకినాడ నగరపాలక సంస్థ 23 వ డివిజన్ లో స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ప్రజా చైతన్య యాత్ర డిమాండ్ చేస్తుంది.

గురువారం సాయంత్రం సిపిఎం బృందం 23 వ డివిజన్ పరిసరాల్లో పర్యటించగా స్థానికులు అనేక సమస్యలు తెలియజేశారు. ముఖ్యంగా దోమలతో తీవ్ర ఇబ్బందులకు , అనారోగ్యాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డివిజన్ లో తరచూ విద్యుత్ కు అంతరాయం కలుగుతుందన్నారు. పార్కు అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయన్నారు. మున్సిపల్ కార్మికుల క్వార్టర్స్ 42 గృహాలు పూర్తి చేయాలని కోరారు. రెల్లి యువకులు ఉపాధి కొరకు ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం ప్రకటించిన నిరుద్యోగ భృతి అయినా అమలు చేయాలన్నారు. కొత్తగా పెళ్లయిన వారికి రేషన్ కార్డు మంజూరు సులభతరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర నగర కమిటీ సభ్యులు మనక వెంకటరమణ, కె. సత్తిరాజు లతో పాటు మేడిశెట్టి వెంకటరమణ, టి. రాణి ,స్థానికులు పాల్గొన్నారు.

# బీసీలు గర్వించదగ్గ కవయిత్రి మొల్ల

**డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు**

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 13 :**బీసీలు గర్వించదగ్గ మంచి కవయిత్రి సుమారు 500 సంవత్సరాల క్రితమే రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించిన మహా కవయిత్రి మొల్ల ఈమె కడప జిల్లాలో గోపవరం గ్రామానికి చెందినదిగా శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో ఉన్న కవయిత్రిగా చరిత్ర చెబుతున్నది.కుమ్మరి అనే శాలివాహన బీసీ కులానికి చెందిన ఈమె ఆంధ్ర రాష్ట్రానికే కాదు భారతావనికే వన్నెతెచ్చిన మహాకవయిత్రి అని శెట్టిబలిజ సంక్షేమ,అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా. చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జేసీ రాహుల్ మీనా విచ్చేసి గజమాలతో ఆమె కాంస్య విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జగదీష్ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జయ కృష్ణ రజక కార్పొరేషన్ డైరెక్టర్ మెంటారావు కుమ్మరి సంఘ అధ్యక్షులు శ్రీనివాసరావు వీరభద్ర రావు,రాంబాబు శాలివాహన సంఘ నాయకులు,రూరల్ ఎంఆర్ఓ బీసీ కార్పొరేషన్ కి చెందిన ప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.మహిళలకు చీరల పంపిణీ చేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.



## కష్టపడి పని చేసి డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలి

**జడ్పీ చైర్మన్, జడ్పీ సీఈవో**





**కాకినాడ.పెన్ పవర్ మార్చి 13 :**జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎప్పటికి వేణుగోపాలరావు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి లక్ష్మణరావు చేతుల మీదుగా జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయుచు అనారోగ్య కారణం వలన మరణించిన ఉద్యోగ ఉపాధ్యాయుల వారసులకు ఇద్దరికీ ఆఫీస్ సబార్డినేట్ పోస్ట్ నందు నియమించుతూ కారుణ్య నియామకము ఉత్తర్వులు అందజేసియున్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు,సీఈవో లక్ష్మణరావు మాట్లాడుతూ ఖాళీలు ఏర్పడగానే ఎప్పటికప్పుడు దరఖాస్తుదారు లకు నిబంధనల మేరకు కారుణ్య నియామకము చేపడుతున్నామని అన్నారు. నూతనముగా నియామకం పొందిన ఉద్యోగులను కష్టపడి పనిచేసి ప్రజలకు సేవ చేయాలని తద్వారా డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలని కోరుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# పోలవరం నిర్వాసితుల త్యాగాన్ని గుర్తించని ప్రభుత్వాలు...





- నిర్వాసితుల పక్షాన ఎర్రజెండా
- పునరావాసం తర్వాతే పోలవరం
- ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

**కూనవరం,పెన్ పవర్,మార్చి 13.**పోలవరం ముంపు మండలాలలో నిర్వాసితులకు అండగా ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పర్యటించారు.మండల కేంద్రంలో పర్యటించిన ఆయనతో ముంపు బాధితులు మాట్లాడుతూ పోలవరం వల్ల ప్రతి ఏడాది ముంపుకు గురవుతూ నరక యాతన పడుతున్నామని ఆవేదన వ్యక్తపరిచారు.2022 గోదావరి,శబరి రెండు నదులు ఉగ్రరూపానికి సర్వం కోల్పోయమని తెలిపారు.ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మా త్యాగాన్ని,మా సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు.బాధిత మహిళ మాట్లాడుతూ ఇంటి స్ట్రక్చర్స్ వాల్యుయేషన్ 7.50 లక్షల ని ధ్రువీకరించారని,ఇప్పుడు ఆ ఇంటి నిర్మాణం 13 లక్షలైన ఇల్లు కట్టలేమని ఆవేదన వ్యక్తపరిచింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నిర్వసితుడికి న్యాయం జరిగే వరకు ఎర్ర జెండా బాధితుల పక్షాన ఉంటుందని భరోసా కల్పించారు.అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుకు సర్వం త్యాగం చేస్తున్న మిమ్ములను విస్మరించి,ప్రాజెక్ట్ లో ముంపుకు గురిచేసి కడతామంటే సీపీఎం పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.పునరావాసం తర్వాతే పోలవరం ప్రాజెక్ట్ నిర్మించాలని అన్నారు.కొన్ని గ్రామాల్లో ఇళ్లకు,కొన్ని గ్రామాల్లో పొలాలకు పరిహారం గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చి చేతులు దులుపుకున్నాయని అన్నారు.2013చట్టం ప్రకారం మూడు రెట్లు ఇవ్వాలని అన్నారు. ముంపు మండలాలలో 3 వేల మందిని తొలగించారని తెలిపారు.41,45 కాంటూరు లెక్కలు కాకుండా,కాంటూరు తో సంబంధం లేకుండా ప్రతి గ్రామాన్ని నిర్వాసిత గ్రామంగా ప్రకటించాలని,ప్యాకెజీ ఇచ్చి నిర్వశితులకి న్యాయం చేయాలని అన్నారు.నష్టపరిహారం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇవ్వాలని డిమాండ్ చేసారు. ముంపు బాధితుల త్యాగాన్ని గుర్తించి ప్రభుత్వం న్యాయం చేయాలని,లేకుంటే నిర్వసితుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నమ్ రాజులు,మండల కార్యదర్శి బాబు బొర్రయ్య,ఎంపీటీసీ జయసుధ,సర్పంచ్ బొగ్గా వెంకమ్మ,విఆర్ పురం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,కర్నాటి శ్రీనివాసరావు,తాళ్లూరి శ్రీనివాసరావు,గడ్డిపాటి షణ్ముకేశ్వరావు,ధర్మయ్య మడెం బాబు,తమ్మయ్య,సుమన్,సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# చందన వెంకటేశ్వరస్వామికి లక్ష రూపాయలు విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 13:**తిరుమల వాడపల్లి క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన చందన వెంకటేశ్వర స్వామి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాది గా తరలివస్తున్నారు. గురువారం వేకువ జామున స్వామి వారి మేలుకొలుపు సేవ ఐశ్వర్య లక్ష్మీ హెూమం అలంకరణోత్సవం

సుప్రభాత సేవ అత్యంత వైభవంగా అర్చక స్వాములు నిర్వహించారు. ఊబలంక గ్రామానికి చెందిన మెడపాటి అశ్విని రెడ్డి వారి కుటుంబ సభ్యులులతో స్వామి వారిని దర్శించుకున్ని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ వృద్ధికి 1,01,116 రూ విరాళం అందించారు . వీరిని ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారి వర్మ స్వామి వారి చిత్రా పటాన్ని అందించారు.

## రహదారి ప్రమాదంలో మామ మనవడు మృతి





**గోపాలపురం, వెన్ పవర్, మార్చి 13.** కీడు బట్టలు కట్టుకోవడానికి వెళ్లి తిరిగి వస్తూ ఉండగా మా మ మనవడు కా నరాని లోకాలకు వెళ్లిపోయిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం గ్రామానికి చెందిన మీరా తునిషా (65) తన మనుమడు సమీర్ (17) తో కలిసి గౌరీపట్నం సమీపంలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లారు. మీరా కుమార్తె గత మూడు నెలల కిందట మృతి చెందారు. అయితే కీడు బట్టలు కట్టుకోవడానికి తన మనవడును తీసుకుని వెళ్ళింది. అక్కడ పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా దుద్దుకూరు గ్రామ సమీపంలో జాతీయ రహదారి పై ప్రమాదం చోటుచేసుకుంది. సమీరా నడుపుతున్న ద్విచక్ర వాహనం, లారీ ఢీకొనడంతో ఇరువురుకు తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న ఈ ఇద్దరినీ జాతీయ రహదారి కి చెందిన అత్యవసర వాహనంపై రాజమహేంద్రవరం మెరుగైన వైద్యం కోసం తరలిస్తూ ఉండగా మృతి చెందినట్లు తెలిసింది. ఇదిఇలా ఉంటే సమీరా స్థానికంగా ఉన్న కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. వార్షిక పరీక్షలు శనివారంతో ముగియనున్నాయి. ఇప్పటివరకు దిగ్విజయంగా పరీక్షలు రాశాడు. చివరి పరీక్ష కూడా వ్రాసి ఇంటర్ చదువు పూర్తి చేద్దాము అనుకునే లోపే ప్రమాదం మృత్యు రూపంలో ముంచుకొచ్చింది. సమీర్ చదువుతోపాటు ఖాళీ సమయంలో వడ్రంగి పనిచేస్తూ తన తండ్రికి చేదోడు వాదోడుగా ఉండేవాడు అని స్నేహితులకు చెబుతున్నారు. ఈ రహదారి ప్రమాదంలో మామ,మనవడు ఇద్దరూ కన్నుమూశారు. దీనితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒక్క ఇంట్లో ఇద్దరు మృతి చెందడాన్ని బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. అంతా దుఃఖ సాగరంలో మునిగిపోయారు.

## వైభవంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం.





**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 13:** మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి సప్తమ వార్షిక కళ్యాణ మహెూత్సవాల్లో భాగంగా శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి గ్రామోత్సవం కార్యక్రమం ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయం వద్ద ఆలయ అర్చకులు గోవర్ధనం శ్రీధరాచార్యులు, గోవర్ధనం చైతన్యాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి అర్చన, నిత్య హెూమం, బలిహరణ, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామ పురవీధుల్లో భారీ బాణాసంచా, భాజా భజంత్రీల మధ్య భారీ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల్లో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులకు, క్లాప్ మిత్రాలకు శిక్షణ.





**కిర్లంపూడి,పెన్ పవర్,మార్చి 13:**ఘన వ్యర్థాల నిర్వహణపై కిర్లంపూడి మండలం బూరుగుపూడి చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో బూరుగుపూడి సర్పంచ్ ఆశపు రామలక్ష్మీ, ఉప సర్పంచ్ పాఠంశెట్టి కృష్ణమూర్తి అధ్యక్షతన గండేపల్లి శంఖవరం మండలాల కార్యదర్శులకు, క్లాప్ మిత్రాలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శంఖవరం ఎంపీడీవో శర్మ, ఈఓపిఆర్డి,చక్రవర్తి, గండేపల్లి ఈఓపిఆర్డి,చంద్రశేఖర్,ఆధ్వర్యంలో కోర్స్ ఇన్చార్జులు ఆర్ వీర్రాజు, పి శిరీష,డిపిఆర్సి గణేష్, రెండు మండలాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు అమలు తీరుపైనా, ఐ వి ఆర్ ఎస్ కాల్స్ గురించి, డైలీ కలెక్షన్, క్లాప్ మిత్రాల సంఖ్య, వారు కవర్ చేసిన కుటుంబాలు సంఖ్య, సేకరించిన వివిధ రకాల తడి చెత్త,పొడి చెత్త వివరాలు, క్వాంటిటీ నమోదు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల సమర్థ నిర్వహణకు పాటించవలసిన 18 రకాల పారామీటర్స్ గురించి క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా శిక్షణ ఇచ్చారు.

# మండల పరిధిలో ఆటోలకు స్టేషన్ పరిధి గుర్తింపు నెంబర్ తప్పనిసరి నిబంధనలు ఉల్లంఘిస్తే... కఠిన చర్యలే ఎస్సై డి.రామ్ కుమార్





**సీతానగరం, పెన్ పవర్, మార్చి13:**రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు శాంతి భద్రతలు,నేరాల నియంత్రణ కోసం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న ఆటోల రికార్డుల తనిఖీలు చేపట్టిన సీతానగరం స్టేషన్ అధికారి. మండల పరిధిలో తిరుగుతున్న ప్రయాణికులు ఆటోలను సులభతరంగా గుర్తించేందుకు ఒక నెంబర్ కలిగిన స్టిక్కర్ ను ఆటోలకు అతికించడం జరుగుతుందని ఎస్ఐ డి రామ్ కుమార్ అన్నారు. ఆటోల యొక్క పూర్తి సమాచారం తెలియనప్పుడు ఈ యొక్క పోలీస్ స్టేషన్ స్టిక్కర్ నెంబర్ తెలియజేస్తే సమస్యను సులభతంగా పరిష్కరించడానికి వీలవుతుందని అన్నారు. వాహనచోదకులు రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అన్నారు. సంబంధిత రికార్డులు లేని ఆటోలను రోడ్లపై నడప రాదని జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే ప్రయాణికులు ఇబ్బందులు పడే పరిస్థితులు ఎదురవుతాయని అన్నారు. ఆటో డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా,పరిమితికి మించి ఆటోలో స్కూల్ విద్యార్థులను,వ్యవసాయ కూలీలను,ప్రయాణికులను తీసుకుని వెళ్లడం సరికాదని అన్నారు. విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు,స్కూళ్ల యాజమాన్యాలు ప్రత్యేకంగా దృష్టి సారించాలని తెలిపారు.

ఆటో డ్రైవర్లు,ప్రైవేట్ స్కూల్స్ బస్ డ్రైవర్లు పరిమితికి మించి స్కూల్ విద్యార్థుల్ని ఎక్కించుకుంటే చర్యలు తప్పవని తెలియజేశారు. మండల ట్రాఫిక్ నిబంధనల దృష్ట్యా మండలంలో 180 ఆటోలు ఉండడం జరిగిందని,వాటి గుర్తింపుగానూ మండల స్టేషన్ పరిధిలో ప్రత్యేక నెంబర్లను ఏర్పాటు చేస్తూన్నామని ఈ నిబంధనలు ప్రైవేట్ స్కూలు విద్యార్థులు తరలించే ఆటో వారికి కూడా వర్తిస్తుందని అన్నారు. ఆటో డ్రైవర్లు లైసెన్స్ తో పాటు తమ వాహనానికి ఇన్సూరెన్స్,ఆర్ సి,బ్రేక్,పర్మిట్,పొల్యూషన్ వంటి రికార్డులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సీతానగరం పరిధిలో ఉన్న నెంబర్ను ప్రయాణికుడు గుర్తుంచుకోవడం వలన ప్రమాదాలు జరిగినప్పుడు ఆ వాహనాన్ని పోలీసులు గుర్తించడానికి సులభతరంగా వీలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వాసంశెట్టి శ్రీనివాస్,ఎం రమేష్,ఎం కుమార్,కె వెంకటేష్,స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ భాస్కరరావు,పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# దివ్యాంగ పిల్లలకు “భవిత” కేంద్రాలు బాసటగా నిలుస్తున్నాయి.

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 13:**శరీరంలో అవయవాలు లోపించి, నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న దివ్యాంగ పిల్లలకు భవితా కేంద్రాలు బాసటగా నిలుస్తున్నాయని ఎంపీడీవో ఏ రాజు అన్నారు. ఆయన అధ్యక్షతన గురువారం పారా సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు భవిత దివ్యాంగుల పాఠశాల నందు దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులకు కేర్ గివెర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతుల కో ఆర్డినేటర్ బడుగు మహిమారావ్ మాట్లాడుతూ చిన్నారుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహిస్తూ వారి పనిని వారు చేసుకుంటూ వాళ్ల కాళ్ళ మీద వారే నిలబడి కాలకృత్యాలు తీర్చుకునే శిక్షణను తెలియజేయాలన్నారు. అలాగే వారి జీవితంలో మనోధైర్యాన్ని కలగజేస్తూ ముందుకు సాగే విధంగా ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా విభిన్న ప్రతిభావంతుల హక్కుల ఆక్టివిస్ట్ బడుగు సుబ్బాయమ్మ రిసోర్స్ పర్సన్ గా పాల్గొని విభిన్న ప్రతిభావంతులకు సంబంధించిన హక్కులు, సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. మండల ఎంఈఓ 1 బి అప్పాజీ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఉపయోగపడేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు ఆట వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టి టీచర్ విజయ్ కిరణ్, ఆలమూరు బ్లాక్ కోఆర్డినేటర్ జి దుర్గా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పలు గ్రామాల్లో సిపిఎం ఆందోళన.



డుంబ్రిగుడ పెన్ పవర్ మార్చి 13: సిపిఎం పార్టీ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గురువారం మండలంలోని కొర్రాయి రోడ్డు గత్తర జిల్లెడ గడ్డ వద్ద అసంపూర్తిగా ఉన్న వంతెన పూర్తిగా నిర్మించాలని కోరుతూ సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు ఆధ్వర్యంలో పంచాయతీ గిరిజనులు ఆందోళన చేపట్టారు. గసభ పంచాయతీ కూడ గ్రామంలో సందర్శించి ఆ గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జన్మాన్ గృహాలకు రూ 10లక్షలు మంజూరు చేయాలని ఆపార్టీ మండల నాయకుడు పి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పి.సత్యనారాయణ, నాయకులు, పంచాయతీ గిరిజనులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పై అవాస్తవాలు మాట్లాడటం కూటమి నాయకులకు తగదు

- జీవో నెంబర్ 3 పునరుద్ధరించిన తర్వాతే డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలి
- వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అందిన సంక్షేమ అభివృద్ధి
- మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్య లక్ష్మి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 13**: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ నెల 12వ తారీకున నిర్వహించిన యువత పోరు కార్యక్రమం జయప్రదం అయ్యిందని, దీంతో కూటమి నాయకులకు ముచ్చమటలు పట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన యువత పోరు కార్యక్రమాన్ని కించపరుస్తూ కూటమి నాయకులు మాట్లాడటం సరైన పద్ధతి కాదు అని పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఆమె బుధవారం చింతపల్లి ఎంపీపీ అనూష దేవి, గూడెం కొత్త వీధి మండల ఎంపీపీ బోయిన కుమారి తో కలిసి మీడియాతో మాట్లాడారు. గతంలో 2014 నుండి2019 వరకు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో హామీల్లో భాగంగా ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని, ఉద్యోగం ఇవ్వలేని పక్షాన నిరుద్యోగ భృతి 2000 ఇస్తానని చెప్పినటువంటి హామీని ఆ రోజుల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు అమలు చేయకపోగా గత ఎన్నికలలో ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఐదు సంవత్సరాల లో ఖచ్చితంగా 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చంద్రబాబు నాయుడు చెప్పారని అంటే సంవత్సరానికి నాలుగు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని మరో రెండు మూడు నెలలలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతుందని ఇప్పటికీ నాలుగు లక్షల ఉద్యోగాలు ఇవ్వకపోవడం బాధాకరమని మాట తప్పటం బాబుకు బాగా తెలుసునని అన్నారు.నిట్ట నిలువున యువతను మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య వ్యవస్థను పటిష్టంగా అమలు చేశారని, నాడు నేడు పథకం ద్వారా పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని, అలాగే అమ్మ ఒడి పథకం ద్వారా విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎంతో మేలు చేశారని తెలిపారు. కానీ నేటి కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థను సర్వనాశనం చేసిందని ఆరోపించారు. అలాగే జీవో నెంబర్ 3 ని సుప్రీంకోర్టు రద్దు చేసిందని, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమే రద్దు చేయించిందని తప్పుడు ప్రచారాలు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా అరకు వచ్చి సమావేశంలో జీవో నెంబర్ త్రీ ని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో దీనిపై రిట్ పిటిషన్ వేయడం జరిగిందని అందుకు కావలసిన రుజువులను చూపిస్తామని అన్నారు. జీవో నెంబర్ 3 రద్దు పై వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రిట్ పిటిషన్ వేయలేదని ఆరోపించటం తగదు అని కూటమి నాయకులకు తెలిపారు. కూటమి ప్రభుత్వానికి నిజంగానే గిరిజన ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే,మీకు అంతా గిరిజన యువత ఎడ్యుకేషన్ మీద చిత్తశుద్ధి ఉంటే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దానికంటే అధికంగా చేసి చూపించండి అని ఆమె అన్నారు. జీవో నెంబర్ త్రీ పునరుద్ధరణ కొరకు కచ్చితంగా కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని తెలిపారు. జీవో నెంబర్ 3 లేకపోవటం వలన డీఎస్సీ తీసిన గిరిజన అభ్యర్థులకు ఎటువంటి లబ్ధి ఉండదని, తప్పనిసరిగా జీవో నెంబర్ త్రీ పునరుద్ధరించిన తర్వాతనే డీఎస్సీ తీయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి ఎంపీపీ బోయినకుమారి, చింతపల్లి ఎంపీపీ చల్లంగి అనూష దేవి, చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

# లకవరపుపేట సచివాలయంలో అందిస్తున్న ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, మార్చి 13 :** మండలంలో లకవరపేట పంచాయతీ కేంద్రంలో సచివాలయం వద్ద ఆధార్ సేవలను సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ మరియు పరిసర ప్రాంతం ప్రజలు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆధార్ అప్డేట్, జిల్లా మార్పిడి, 10 సంవత్సరాల తర్వాత అప్డేట్, ఫోన్ నెంబర్ ఆధార్ కార్డుకు లింక్ చేయటం, తదితర సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు ఆధార్ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కృతాన్ని నేర్వండి - వివేకానందుని వారసులు కండి





- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

**కురుపాం / పార్వతీపురం, మార్చి 13 :** స్థానిక జిల్లా పరిషత్ సంస్కృత ఉన్నత పాఠశాలలో గురువారం స్వామి వివేకానంద విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్కృత భాష చాలా గొప్పదని, భాషను నిలుపుకోవలసిన అవసరం జాతికి ఎంతైనా ఉందని అన్నారు. స్వామి వివేకానందుని బోధనలు ప్రతివారూ ఆచరించదగ్గవన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. సంస్కృత భాషలో పిల్లలు మాట్లాడగా మురిసిపోయారు . పలు శ్లోకాలను విద్యార్థులు చదవగా వారిని అభినందించారు. 10వ తరగతి విద్యార్థులకు వాసవి మాత దీవెనగా క్లబ్ కోశాధికారి వరద ఉదయ్ కుమార్ సమకూర్చిన అట్టలను, పెన్నులను, స్కేళ్ళను, పెన్సిల్ లను కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు .లైన్స్ క్లబ్ అధ్యక్షులు బి ఎన్ బి రావు 12 కుర్చీలను కలెక్టర్ ద్వారా పాఠశాలకు అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. తిరుపతి నాయుడు, మండల విద్యాశాఖాధికారులు వై విమల కుమారి, కె. ప్రసాదరావు, పాఠశాల హెచ్.ఎం. గోర్ల హేమ సుందరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనుసంధానకర్త, సంస్కృత పండితులు జె.బి. తిరుమలాచార్యులు ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ ఈ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

# భూముల క్రమబద్ధీకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



- సత్వర సేవలందిస్తూ సామాన్యులకు అండగా నిలవాలి
- విశాఖపట్టణం, భీమిలి డివిజన్ల రెవెన్యూ కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,విశాఖపట్టణం, మార్చి 13:** అభ్యంతరం కాని అనధికారిక ఆక్రమణలు, నివాసయోగ్యమైన కట్టడాల క్రమబద్ధీకరణపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి సత్వర చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రభుత్వ ఇటీవల తీసుకొచ్చిన జీవో నెం.30 తాలూక ఉద్దేశాలను, ఆవశ్యకతలను ప్రజలకు తెలియపరచాలని, పూర్తి సహకారం అందించాలని సూచించారు. జీవో ప్రకారం 15.10.2019 తేదీకి ముందు జరిగిన ఆక్రమణలను పరిగణనలోకి తీసుకొని ప్రక్రియలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. గురువారం ఉదయం, మధ్యాహ్నం కలెక్టరేట్ మీటింగు హాలులో వేర్వేరుగా జరిగిన విశాఖపట్టణం, భీమిలి రెవెన్యూ డివిజన్ల కాన్ఫరెన్స్ లలో ఈ మేరకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, సర్వే శాఖ ఏడీ సూర్యారావులతో కలిసి వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులు, పీజీఆర్ఎస్ వేదికగా వచ్చిన వినతుల పరిష్కారంలో చొరవ చూపాలని, వివిధ సమస్యల పరిష్కారం కోసం తమ వద్దకు వచ్చే సామాన్యుల పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించాలని, సత్వర సేవలందిస్తూ అండగా నిలవాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అందిస్తున్న సేవలపై సానుకూల వైఖరి వచ్చేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని, స్నేహపూర్వక వాతావరణంలో సేవలందించాలని సూచించారు. కార్యాలయాలకు వచ్చే ప్రజతో మర్యాదగా ఉండాలని, కూర్చోబెట్టి మాట్లాడాలని, వారి సమస్యలను సావధానంగా వినాలని హితవు పలికారు. వారి సంతృప్తే కొలమానంగా రెవెన్యూ సిబ్బంది పనితీరును అంచనా వేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రీ సర్వే, మ్యుటేషన్ల ప్రక్రియలో పారదర్శకత లోపించకుండా పని చేయాలని చెప్పారు. భూముల క్రమబద్ధీకరణ విషయంలో చురుగ్గా వ్యవహరించాలని, ఆక్రమణల తాలూక వివరాలను ప్రతి సచివాలయం పరిధిలో ప్రదర్శించాలని ఆదేశించారు. భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఏప్రిల్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. జీవో నెం.301 ప్రకారం గాజువాక పరిధిలోని భూముల క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు, నిర్దేశాలకు అనుగుణంగా ప్రతి అధికారీ పని చేయాలని, ప్రజా సేవలో మరింత నాణ్యత కనిపించేలా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

విశాఖ, భీమిలి రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహశీల్దార్లు, డీటీలు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,అనకాపల్లి, మార్చి 13 :** జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా గురువారం కలెక్టరు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మార్చి 17వ తేది నుండి ఏప్రిల్ 1వ తేది వరకు 107 సెంటర్లలో నిర్వహిస్తున్న పదవతరగతి పరీక్షలకు ఇరవై రెండు వేల మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో పక్కాగా ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని విద్యా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగా చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని ప్రజా రవాణాశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు ఏర్పాటు చేయాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు దగ్గరలోని జెరాక్స్ సెంటర్లను పరీక్షల సమయంలో మూసివేయాలని తెలిపారు. పరీక్షా పత్రాలకు, తనిఖీ బృందాలకు ఎస్కార్ట్, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు తెలిపారు. పరీక్షల నిర్వహణ తనిఖీ చేయుటకు సిట్టింగు, ఫ్లయింగు స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ అనంతరం జవాబు పత్రాల బండిల్స్ సకాలంలో పంపించుటకు పరీక్షల నిర్వహణ అధికారులకు తపాలా శాఖ సిబ్బంది సహకరించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఆయా శాఖలకు కేటాయించిన పనులను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలను సమర్దవంతంగా నిర్వహించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలతో ఎక్కడా మాస్ కాపీయింగు జరుగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు, పర్యవేక్షణ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక కేంద్రాలలో అదనపు భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల సహాయ కమిషనరు శ్రీధర్ రెడ్డి, వైద్యశాఖ, పోలీసు, ఎలక్ట్రికల్, పోస్టలు శాఖ అధికారులు పాల్గొన్నారు.



# హాల్ టికెట్ల పేరుతో విద్యార్థులను వేధిస్తే చర్యలకు సిద్ధం

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం, మార్చి 13 :** ఈ నెల 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల హాల్ టికెట్ల జారీలో ఫీజులు పెండింగ్ లో ఉన్నాయన్న నెపంతో జిల్లాలో పలు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు హాల్ టికెట్లలో స్కూల్ ప్రిన్సిపాల్ సంతకాలు, స్టాంపులు ఉండాల్సిందేనన్న నిబంధనలు పెట్టి విద్యార్థులను మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు ఫిర్యాదులు అందడంపై సీరియస్ గా తీసుకుంటున్నట్టు కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు, గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యాలు ఫీజులుపై ఈ సమయంలో ఒత్తిడిని పెంచడం సమంజసం కాదని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పలు సూచనలు జరీచేసిందని గుర్తు చేశారు, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ లో హాల్ టికెట్ల జారీ ప్రక్రియ మొదలు పెట్టిందని గుర్తు చెప్పారు. ఈ హాల్ టికెట్లతో నేరుగా జిల్లాలోని విద్యార్థులు నిరభ్యంతరంగా పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు వ్రాయవచ్చని అన్నారు,ఈ విషయంలో వారి తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని సూచించారు,అలాగే ప్రభుత్వం ఆన్లైన్ హాల్ టికెట్ల జారీపై తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులు వివిధ రూపాల్లో అవగాహనా కార్యక్రమాలు, ప్రచార, ప్రసార సాధనాలు ద్వారా విస్తృత పరచాలని ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు,ఇంకా ఈ హాల్ టికెట్ల జారీ పేరుతో యాజమాన్యాలు గందరగోళ పరిస్థితులు సృష్టిస్తే తమ కమిషన్ చట్ట ప్రకార చర్యలతో పాటు ఆయా యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వానికి,ఆయా జిల్లాల కలెక్టర్లు,ఉన్నతాధికారులకు వివిధ సిఫారసులు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీతారాం చెప్పారు,సమస్యలుంటే apscpcr2018@gmail.com ఫిర్యాదులు చేయవచ్చని సీతారాం చెప్పారు.

## జిటిడబ్ల్యూ బాలురు పాఠశాలను, సచివాలయమును సందర్శించిన తహసిల్దార్

పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు తెలిపిన తహసిల్దార్ టి.రామకృష్ణ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ కేంద్రంలో గల గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ బాలురు ఆశ్రమ ఉన్నత పాఠశాలను తహసీల్దార్ టి. రామకృష్ణ సందర్శించారు. విద్యార్థులతో మాటామంతి నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులతో మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని పరీక్షలు రాసేటప్పుడు ఏటువంటి ఆందోళన చెందవద్దు అని సూచించారు. పరీక్షలు బాగా రాసి మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థితులకు చేరుకొని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు అప్పారావు, వార్డెన్ సిహెచ్ శ్రీనివాస్ రావు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ సచివాలయాన్ని సందర్శించారు. ఆయన సందర్శించిన సమయంలో సచివాలయంలో సర్వేయర్, డిజిటల్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్ మాత్రమే సచివాలయంలో ఉన్నారు. పంచాయతీ సెక్రెటరీ తరచూ గైహాజరు కావటానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. సెక్రటరీకి గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఇన్చార్జి బాధ్యతలు వేయటం వలన గై హాజరు అవుతున్నట్లు తెలిపారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం గురించి, దాని కార్యచరణ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి మూడవ శనివారం పచ్చదనం పరిశుభ్రత స్వచ్ఛందర కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అలాగే ఈ నెల 16వ తేదీ శ్రీ పొట్టి రాములు జయంతిని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో వివిధ చట్టాలపై అవగాహన





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,శ్రీకాకుళం, మార్చి 13:** మార్చి 13 వ తేది గురువారం న్యాయ సేవా సదన్ లో జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జునైద్ అహ్మద్ మౌలానా, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియూ అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సు ముఖ్యముగా పోక్సో చట్టం మీద, వెట్టి చాకిరి నిర్మూలన చట్టం మీద, మానవ అక్రమ రవాణా నిషేధ చట్టం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ అవగాహన సదస్సుకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు, మున్సిపల్ కమిషనర్ పి.వి.ఆర్.పి. ప్రసాద్ రావు, డిప్యూటీ లేబర్ కమిషనర్ కె. అజయ్ కార్తికేయ, సాంఘిక సంక్షేమం శాఖ డిప్యూటీ డైరెక్టర్ విశ్వ మోహన్ రెడ్డి, బాలాల సంక్షేమ అధికారిణి చైర్పర్సన్ శ్రీమతి శ్రీలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.వి.రమణ, కార్యదర్శి చైతన్య , నేచర్, స్వచ్ఛంద సేవా సంస్థ కుమారి ప్రియాంక, స్వచ్ఛంద సేవాసంస్థ అయినటువంటి ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్, ప్రతినిధి, విజయవాడ వారు రిసోర్స్ పర్సన్స్ గా పోక్సో చట్టం మీద, వెట్టి చాకిరి నిర్మూలన చట్టం మీద, మానవ అక్రమ రవాణా నిషేధ చట్టం మీద మరియు వివిధ రకాల చట్టాల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియూ అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ వారి చేతుల మీదుగా వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా మీద గోడ పత్రకను విడుదల చేసారు.

ఈ కార్యక్రమము జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నేచర్, స్వచ్ఛంద సేవా సంస్థ, శ్రీకాకుళం వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికీ పోలీసు సిబ్బంది , రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది , అంగన్వాడీ సిబ్బంది, మహిళా పోలీసులు, ప్యానెల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సహాయ డిఫెన్స్ కౌన్సెల్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో నేచర్, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు కె.బంగార్రాజు, జి.ఎస్.వి. కృష్ణ, శేఖర్ పాల్గొని విజయవంతం చేసారు.

## కూటమి నాయకుల్లారా...? ఈ రోడ్డును చూశారా..!

బీటీ రోడ్డు పూర్తి చేయాలి



**అనంతగిరి, పెన్ పవర్ మార్చి13:** ములియ గుడ గ్రామం మీదుగా ముువ్వం వలస, లింబ గుడ, కుమ్మరి వలస, టోకూరు, గ్రామాల వరకు బీటీ రోడ్డు పూర్తి చెయాలని సీపీఎం మండల కార్యదర్శి కిల్లో మోస్య అన్నారు. గురువారం సీపీఎం ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా కొండిభ పంచాయతీ ముువ్వం వలస లింబగుడ గ్రామాలలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో ములియ గుడ మీదుగా ముువ్వం వలస, లింబగుడ, కుమ్మరి వలస టోకూరు గ్రామాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో బీటీ రోడ్డు మంజూరు అయిందని, సుమారు ఆరు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ రోడ్డు పనులు పూర్తి కాలేదని, అధికారులు, కాంట్రాక్టురు వీరి కారణంతో రోడ్డు పనిలో జాప్యం జరుగుతుంది, అటుగా రాకపోకలు సాగించే గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు పనులు ప్రారంభంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కిల్లో దొన్ను, సమర్ధి నందు, రఘు, గోపాల్ రాజు, పొత్తి డొంబు, రాము, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కిడ్నీ దినోత్సవం ఆర్కేబీచ్లో జీవన్ దాన్






- అవయవ దానానికి ముందుకు రావాలి
- ఆదర్శవంతంగా నిలవాలి అని పిలుపు!
- కలెక్టర్ ఎం.ఎన్ .హరేంధ్ర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్ ,పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 13 :** బ్రెయిన్ డెడ్ అయిన వారి అవయవాలను వారి కుటుంబీకులు దానం చేసి ఆదర్శవంతంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధ్ర ప్రసా ద్ పిలుపు నిచ్చారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఆర్కే బీచ్ లో జీవన్ దాన్ ఏపీ ఆధ్వర్యంలో జరిగిన వాక్ థాన్ అన్ ఆర్గాన్ డొనేషన్ అవేర్నెస్ ప్రోగ్రాంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి చేసిన అవయవదానంతో 8 మంది వివిధ రోగులకు అవసరమైన అవయవాలు అమర్చ వచ్చన్నారు. ఇప్పటివరకు 4312 మంది జీవన్ దాన్ ద్వారా వివిధ అవయవాల కోసం ఎదురు చూస్తున్నా న్నారు. గత సంవత్సరం అవయవ దానం ద్వారా 210 మందికి స్వస్థత చేకూరింద న్నారు. వీటి కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఫస్ట్ కమ్ ఫస్ట్ సెర్వ్ పద్ధతిలో అందుబాటులోకి వచ్చిన అవయాలను సమకూరుస్తున్నామన్నా రు. శరీరంలో వ్యర్థాలను శుద్ధి చేసే కిడ్నీలను చాలా కాపాడు కోవాలన్నారు. తనకు కూడా గతంలో ఎడమ కిడ్నీలో రాళ్ళు వచ్చాయని, తగిన వైద్యం చేయిస్తే తగ్గిందన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 3 లీటర్ల మంచి నీటిని తీసుకుని, మూత్ర విసర్జన సరైన సమయంలో చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి మాట్లాడుతూ అవయవదానం చేసినప్పు డు ఆయా అవయవాలు సకాలంలో సంబంధిత ఆసుపత్రికి చేరేందుకు వీలుగా తమ పోలీసు శాఖ గ్రీన్ ఛానెల్ అనే అత్యవసర రహదారి రవాణా వ్యవస్థను తాత్కాలికంగా ఏర్పాటు చేసి రోగులకు పూర్తిగా సహకరిస్తామన్నారు. విదేశాల్లో హృదయ రోగులకు కృత్రిమ గుండెను అమర్చి విజయవంతంగా శస్త్ర చికిత్సలు చేశా రన్నారు. అలానే పంది గుండెను కూడా మాన వులకు అమర్చి చేసిన ప్రయోగాలు విజ యవం తమయ్యా యన్నారు. ఈ విధానాలు మనదేశం లో రావడానికి ఇంకా కొంత సమయం పట్టొచ్చ న్నారు.అధ్యక్షత వహించిన జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఇటీ వల విమ్స్ ఆసుపత్రిలో కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించి ప్రభుత్వ రంగ ఆసుపత్రులు కూడా ప్రయివేట్ ఆసుపత్రు లకు ఏమాత్రం తీసి పోవని నిరూపించామన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన పేషెంట్ కు సంబంధించి వైద్యులు ఇచ్చే డిక్లరే షన్ ప్రక్రియ చాలా సంక్లిష్టంగా ఉందని, దీన్ని సులభతరం చెయ్యాల్సి ఉందన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా దాదాపు అన్ని ఆసుపత్రుల్లో అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలు ఉచితంగానే చేస్తారన్నారు. అవసరమైన వారు ఈ సదవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద, ఆంధ్రా మెడికల్ కాలేజ్ ప్రిన్సి పాల్ డాక్టర్ సంధ్యా దేవి తదితరులు పాల్గొ న్నారు. అనంతరం అవయవ దాన ప్రాధాన్య తను తెలుపుతూ పలు ప్రయివేట్ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది, పలు వైద్య కళాశాలల విద్యార్థులు వైఎంసిఏ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

# "సంకల్పం"కు ప్రతిష్ఠాత్మకమైన స్కాచ్ అవార్డు





- మాదక ద్రవ్యాల పట్ల ప్రజలుకు, విద్యార్థులు, యువతకు అవగాహన
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం మార్చి 13 :** మాదక ద్రవ్యాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసులు చేపట్టిన"సంకల్పం" కార్యక్రమంకు ప్రతిష్టాత్మకమైన స్కాచ్ అవార్డు లభించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 13న తెలిపా రు. మాదక ద్రవ్యాల నియంత్రణకు, ప్రజల్లో అవ గాహన కల్పించేందుకు జిల్లా పోలీసుశాఖ చేప ట్టిన చర్యలను 'సంకల్పం' కార్యక్రమం ఇస్తున్న ఫలితాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి 'స్కాచ్' అవార్డుకు ఎంపిక చేసిందన్నారు.దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పోలీసులు డ్రగ్స్ నియంత్రణకు చేపడుతున్న చర్యలను పరిశీలించారన్నారు. చివరకు విజయనగరం జిల్లా పోలీసుశాఖ చేపట్టిన 'సంకల్పం' కార్యక్రమాలతో సంతృప్తి చెంది, ప్రతిష్టాత్మకమైన స్కార్ అవార్డుకు ఎంపిక చేసారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఒకవైపు కఠినమైన చర్యలు చేపడుతూ, మరోవైపు విద్యార్థులు, యువత, ప్రజలను మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను వివరించేందుకు అవగా హన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన యువతలో మార్పు తీసుకొని వచ్చి, వారిని తిరిగి సన్మార్గంలో నడపాలనే ఉద్ధేశ్యంతో, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను యువతకు వివరించి, అవగాహన కల్పించి, చైతన్యం తీసుకొని వచ్చి, వారిని మాదక ద్రవ్యాల అలవాటుకు దూరం చేసి, తిరిగి సన్మార్గంలో నడిపించేందుకు ప్రత్యే కంగా "సంకల్పం" కార్యక్రమాన్ని చేపట్టామన్నా రు. మాదక ద్రవ్యాల అలవాటుతో విద్యార్థుల భవిష్యత్తు ఏవిధంగా నాశనం అవుతున్నది విద్యార్థులకు వివరించి, మత్తు, మాదక ద్రవ్యా లకు దూరం చేయడం, మాదక ద్రవ్యాల అలవా టు ప్రారంభంలో ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి కౌన్సిలింగు నిర్వహించి, డీ అడిక్షన్ సెంట ర్లకు పంపి, చికిత్స అందించి, తిరిగి వారిని స న్మార్గంలో నడిపేందుకు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.'సంకల్పం' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని విద్యా సంస్థ లను పోలీసు అధికారులు, సిబ్బంది సందర్శిం చి, మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండా లని కోరుతూ, మాదక ద్రవ్యాలను సేవించడం వలన వారి భవిష్యత్తు ఏవిధంగా నాశనమ వుతున్నదో తెలిపే లఘు చిత్రాలను ప్రదర్శించి, పవర్ పాయింట్ ప్రెజెంటేషనుతో వారికి అర్థ మయ్యే రీతిలోవివరిస్తున్నామన్నారు. కళాశా లల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి, మాదక ద్రవ్యాల అలవాటు ఉన్న విద్యార్థులను గుర్తించి, వారిలో చైతన్యం నింపేందుకు కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. మాదక ద్రవ్యాల ప్రభావం వలన కుటుంబం, మానవ సంబంధాలు, ఆరోగ్యం, విద్య, ఆర్థికంగా ఏవి ధంగా విచ్ఛిన్నమవుతున్నారు, న్యాయపరమై న చిక్కులు ఏర్పడి, చివరికి క్రిమినల్ కేసుల్లో నిందితులుగా మారుతున్నది వివరిస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. అంతేకా కుండా, ఈ చెడు అలవాట్లు నుండి బయట పడేందుకు అవలంభించాల్సిన మార్గాలను విద్యార్థులుకు సూచిస్తున్నామన్నారు. వీటిలో భాగంగా యోగా, ఎక్సర్సైజ్, క్రీడలు, జాగింగు, మ్యూజిక్, నడక, పుస్తకాలు చదవడం,మంచి ఆహారం తీసుకోవడం చేయాలని సూచిస్తున్నా మన్నారు. కళాశాలల్లో మాదక ద్రవ్యాల అలవా టు ఉన్న విద్యార్థుల సమాచారం, వారికి డ్రగ్స్ ఎక్కడ నుండి సరఫరా అవుతున్నదన్న విష యాలు తెలుసు కొనేందుకు డ్రాప్ బాక్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాల పట్ల ప్రజలను కూడా చైతన్యవంతులను చేసేందుకుగాను 'సంకల్ప రథం'ను రూపొందిం చి, స్కూల్స్, జిల్లాలోని వివిధ పోలీసు స్టేషను పరిధిలోని ముఖ్య కూడళ్ళను సందర్శించి, మాదక ద్రవ్యాల వలన కలిగే చెడు ప్రభావాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.జిల్లాలో గంజాయి నియంత్రణకు చేపడుతున్న చర్యలో భాగంగా 2024 సం.లో గంజాయి అక్రమ రవాణకు ప్పాలడుతున్న వారిపై 62 కేసులు నమోదు చేసి, 1656.990 కిలోల గంజాయి, 70 గ్రాముల నల్లమందు స్వాధీనం చేసుకొని, 218మందిని అరెస్టు చేసామన్నారు. 2025 సం. లో ఇప్పటి వరకు 24 కేసులు నమోదు చేసి, 265.626 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, 65 మం దిని అరెస్టు చేసామన్నారు. గ జాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లుగా 54 గ్యాంగుల ను గుర్తించామని, వీటిలో 34మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారన్నారు. 'సంకల్పం' కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా 2011 నిర్వహించి, 1,18,000 మంది ప్రజలకు అవగాహన కల్పించి, 45,150 కర పత్రాలను పంచి పెట్టామన్నారు.

కళాశాలలు, పబ్లిక్ ప్లేస్లలో 119 డ్రాప్ బాక్సుల ను. 98 హోర్డింగులను ఏర్పాటు చేసామన్నారు. జిల్లా వ్యాప్తంగా 632 కళాశాలలు/స్కూల్స్ ను సందర్శించి, సంకల్పం కార్యక్రమాలను నిర్వహిం చి, పెద్ద ఎత్తున విద్యార్థులను చైతన్య పర్చా మన్నారు. జిల్లా వ్యాప్తంగా సంకల్ప రథంతో 87 స్కూల్సును సందర్శించి, 18,042 విద్యార్థులకు అవగాహన కల్పించామని, 103 గ్రామాలను సం దర్శించి, ప్రదర్శనలు నిర్వహించి, 8,975 మం దికి మాదక ద్రవ్యాలపట్ల అవగాహన కల్పిం చామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి డబల్ రోడ్డు వెయ్యాలి

డిఆర్ఎం కి వినతి పత్రము అందజేత



**పెన్ పవర్, గాజువాక మార్చి 13:** ఈస్ట్ కోస్ట్ డివిజనల్ రైల్వే మేనేజర్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న లలిత్ బోరా ని అగనంపూడి కుటమి నాయకులు కలిసి దుస్సలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం లలిత్ బోరా కి అగనంపూడి ప్రాంత రైల్వే సమస్యల పై జీవీఎంసీ 85 వార్డు 88 వార్డు అనుసంధానంగా తలారివానిపాలెం రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నాలుగు అడుగుల ఎత్తులో ఉన్న 88 వ వార్డులో వాంబే, టీడ్కో, రాజీవ్ గృహకల్ప, ఎన్టీఆర్ గృహాలు మరియు మంగళపాలెం, సంధ్యానగర్, దువ్వాడ సెక్టర్ టు గృహ నివాసకులు సుమారు 60 వేల మంది ఉంటారని వారు 85 వార్డులో ఉన్న అగనంపూడి లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి విద్యార్థులు అగనంపూడి లో ఉన్న 100 పలకల ఏరియా ఆసుపత్రికి వైద్యం గురించి బ్యాంకులకు పోస్ట్ ఆఫీస్ కి విద్యుత్ కార్యాలయమునకు బుధవార సంతకి నాలుగు అడుగుల ఎత్తు ఉన్న తలారి వారి పాలెం బ్రిడ్జి నుండి సైకిల్ మీద నడకబాటలో వస్తుంటారని, వారు ఆటోల మీద కారు మీద అగనంపూడి రావాలంటే దువ్వాడ రైల్వే స్టేషన్ మీదుగా తిరిగి కిలోమీటర్లు తిరిగి రావాల్సి ఉంటుందని. కావున వారు అగనంపూడి వారి కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు ఆటోలు కార్లు అంబులెన్స్ రాకపోకలకు సౌకర్యంగా తలారువాని పాలెం రైల్వే అండర్ బ్రిడ్జి డబల్ రోడ్డు వేయకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అగనంపూడి కూటమి నాయకులు వినత పత్రము అందజేసారు.

డిఆర్ఎం లలిత్ బోరా సానుకూలంగా స్పందించి త్వరలో రైల్వే ఇంజనీర్స్ ని పంపించి సర్వే చేసి తలారివాని పాలెంరైల్వే ట్రాక్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి రోడ్లు వేయుటకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎం ని ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ బిజెపి నాయకులు కొప్పల రామ్ కుమార్ కోసూరి తాతారావు జనసేన పార్టీ నాయకులు మోటూరి వెంకటరమణ విందుల నారాయణరావు టిడిపి నాయకులు బండారు చందు రమేష్ పలక అచ్యుత్ పాల్గొన్నారు.

## ఎ.యు.లో మాజీ వీసీ అవినీతిపై విజిలెన్స్ విచారణ జరిపించాలి

టీ.డీ.పీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,విశాఖపట్నం మార్చి 13 :** ఆంధ్రా యూనివర్సిటీలో గతంలో జరిగిన అవి నీతి, అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్య వహరించాలని.. వెంటనే విజిలెన్స్ విచారణ జరిపించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవా లని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చే శారు. శాసనసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. మాజీ వైస్ చాన్సర్ ప్రసాద రెడ్డి హయాంలో విశ్వవిద్యాలయంలో భారీ అవకతవకలు జరిగాయని.అక్రమ నియామ కాలు,నిధుల దుర్వినియోగంతో పాటు. విశ్వవి ద్యాలయాన్ని రాజకీయాలకు అడ్డాగామార్చాని. రూ. 20 కోట్ల రూసా గ్రాంట్ దుర్వినియోగం చే యడం, ఇస్రో నుంచి వచ్చిన రూ. 25 లక్షల నిధులు గోల్ మాల్ చేయడంపై ప్రభుత్వం సీరియస్గా దృష్టి పెట్టాలన్నారు. నాడు జగన్ విశాఖపట్నం వస్తే విద్యార్థుల తరగతులు ఆపి ఆయనకు స్వాగతం పలికేందుకు స్వయంగా వీసీనే విద్యార్థులను ప్రోత్సహించడం ఆయన బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అన్నారు. ప్రైవేట్ కాలేజీల నుంచి లంచాలు తీసుకుని డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షలు నిర్వహించడం, రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా నాటి అధికార పార్టీకి మద్దతుగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. విశ్వవిద్యాలయాన్ని పాలకుల స్వార్థ ప్రయోజనాలకు వాడుకునేలా చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించకూడదన్నారు. ఈ సందర్భంగా దీనికి స్పందించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమాధానం ఇస్తూ.. ఇప్పటికే ఇన్చార్జి వీసీపై కమిటీ వేసి నివేదిక అందించారని.. విజిలెన్స్ విచారణ పూర్తి అయిన వెంటనే దోషులను శిక్షిస్తామని.అలాగే విశ్వవిద్యాలయ పురోభివృ ద్ధి కోసం విద్యా ప్రమాణాలను పెంచడం కోసం కట్టుబడి ఉన్నామన్నారు.ఎ.యువిద్యార్థులకు బోధనాసిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేసి.విద్యా నాణ్యతను పెంచి,ఎ.యు. గౌరవా న్ని మరింత పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.దీనికి సంతోసం వ్యక్తం చేసిన పల్లా శ్రీనివాసరావు ఇదే మా ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు.

## క్రీడలతో పాటు విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి

ఆంధ్ర మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థుల క్రీడా విజయాలు




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 13 :** డా.ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య శాస్త్రాల విశ్వవిద్యాల యం ఆధ్వర్యంలో 26వ రాష్ట్ర అంతర్ వైద్య కళాశాలల క్రీడా పోటీలు 8 మార్చి 2025 నుండి 11 మార్చి 2025 వరకు డా .పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలో చిన్న అవుట్ పల్లి, గన్నవరం) ఘనంగా జరిగాయి.ఈ పోటీల్లో ఆంధ్ర మెడికల్ కాలేజీ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి విశేష విజయాలను సాధించారు. వాలీబాల్ పోటీలో . కరుణాకర్ రాజు కెప్టెన్ నేతృత్వంలో అద్భుత ఆటతీరు కనబరిచి విజేతగా నిలిచారు.అలాగే, బాల్ బ్యాట్మెంటన్ పోటీలో. భాను ప్రకాష్ కెప్టెన్ ఆధ్వర్యంలో హెూరాహెూరీ పోరాటం చేసి రన్న ర్-అప్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విజయాల సందర్భంగా ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె వి ఎస్ ఎం సంధ్యా దేవి, ఎం.డి విజేతలకు అభినందనలు తెలియ జేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో భాను సతీష్ (స్పోర్ట్స్ సెక్రటరీ), డాక్టర్ ఎం.ఎస్.ఎన్. ఫిజికల్ డైరెక్టర్ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పెయింటింగ్ లో పార్వతీపురం ఐటీడీఏ ప్రథమ స్థానం...







**కురుపాం, పెన్ పవర్, ఫిబ్రవరి – 13,** విశాఖపట్నంలో 12 వ తేదిన జరిగిన జన్ జాతీయ గౌరవ దివాస్ గిరిజన స్వాభిమాన వేడుకలు 2025 స్టేట్ లెవెల్ ట్రైబల్ పెయింటింగ్ అండ్ ఆర్ట్ కాంపిటేషన్ లో పార్వతీపురం ఐటిడిఏకు ప్రథమ స్థానం బహుమతి గెలుపొందింది. సీనియర్ విభాగంలో మొదటి బహుమతి మండంగి. బాలచంద్రుడు తాడికొండ గ్రామం అతనికి(10000) పదివేల రూపాయలు నగదు ప్రశంస పత్రం, షీల్డ్ అందజేశారు. బాలచంద్రుడిది మన ఎమ్మెల్యే కురుపాం జగదీశ్వరి గారి స్వగ్రామం. జూనియర్ విభాగంలో ద్వితీయ బహుమతి హారిక రాజేష్ 9 వ తరగతి జి టి డబ్ల్యూ హెచ్ ఎస్ టెక్కుబాయి. 5000 నగదు బహుమతి ప్రశంస పత్రం షీల్డ్ అందజేశారు. స్పెషల్ బహుమతి హారిక గౌతమ్ కి 1000 రూపాయలు సీల్డ్ ప్రశంస పత్రం అందజేశారు. కన్జ లెసన్ బహుమతి హారిక అన్విత ఏపీ మోడల్ స్కూల్ కురుపాం ఆమెకు వెయ్యి రూపాయలు ప్రశంస పత్రం అందజేశారు అని లై జన్ ఆఫీసర్%ఉ% డ్రాయింగ్ టీచర్ రుగడ శ్రీనివాసరావు తెలియజేశారు. బహుమతులను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మందారా రాణి అందజేశారు.

## సంతారి సబ్ సెంటర్ ను సందర్శించిన డిఎం అండ్ హెచ్ ఓ సి జమాల్ బాషా..





**హుకుంపేట పెన్ పవర్ మార్చ్13.** ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గల సంతారి సబ్ సెంటర్ మరియు. లోచలపుట్టు గ్రామాలను డిఎం అండ్ హెచ్ ఓ. సి.జమాల్ బాషా ఈ నెల 12న సందర్శించారు. ఎన్సీడీసీడీ. క్యాన్సర్ సర్వేలు సిబ్బంది ఏవిధంగా చేస్తున్నారు స్థానిక ప్రజలు అడిగి తెలుసుకున్నారు. మరియు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని. ప్రజలకు తెలియజేశారు. రానున్న రోజుల్లో వాతావరణంలో మార్పుల వల్ల అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని. వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతారి ఏఎన్ఎం మరియు ఆరోగ్య కార్యకర్తలు మరియు ఎన్సీడీసీడీ నోడల్ అధికారి పాడేరు డివిజన్ బాకూరు భూపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన



**హుకుంపేట, పెన్ పవర్ మార్చి 13:** అరకు నియోజకవర్గం,హుకుంపేట మండలం,కొట్నాపల్లి గ్రామ పంచాయతీ పరిధి లోపొలం,సాలెపుగొంది గ్రామాలకు,15వ మండల ప్రజా పరిషత్ నిధులతో మంజూరైన గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన చేసి భూమి పూజ కార్యక్రమం చేసారు. అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆదేశాలతో హుకుంపేట ఎంపీపీ కూడ రాజ బాబు ప్రత్యేక చొరవతో స్థానిక నాయకులతో కలిసి హుకుంపేట వైసీపీ మండల అధ్యక్షులు పాంగి అనిల్ ప్రారంభోత్సవం చేశారు.
ఈ సందర్భంగా హుకుంపేట వైసీపీ మండల అధ్యక్షులు పాంగి అనిల్ మాట్లాడుతూ..
రోడ్డు నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా.. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను కోరారు ఈ కార్యక్రమంలో.హుకుంపేట మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు , కొట్నాపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ కాకరి బొంజుబాబు.కొట్నాపల్లి గ్రామపంచాయతీ సెగ్మెంట్ ఎంపీటీసీ సంబే.బాలకృష్ణ.వైసీపీ ఉపాధ్యక్షులు కాకరి వెంకటరావు.కార్యకర్తలు శివాజీ.కొండబాబు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొల్ల జయంతి వేడుకలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,శ్రీకాకుళం, మార్చి 13 :**తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనురాధ, డీఎస్ఓ, సంఘ నాయకులు, పెద్దలు ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విలువలతో కూడిన కవిత్వాన్ని సమాజానికి అందించడంలో కవయిత్రి మొల్ల ప్రత్యేకతను కొనియాడారు. రామాయణాన్ని వివిధ భాషల్లో ఎందరో రచించారని, వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తెలుగుభాషలో రచించడం గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వీర స్వామి, ఎర్రన్న, స్వామి, మల్లేసు, సూర్యనారాయణ, గణపతి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలు తెలియని వారు చట్టసభల్లోకి వెళ్ళటం దురదృష్టకరం:ఆదివాసీ పార్టీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 13 :**చట్టాలు తెలియని వారు చట్ట సభల్లోకి వెళ్ళడం దురదృష్టకరమని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో శాసనాలు తయారు చేసే దేవాలయంతో సమానమైన చట్టసభల్లోకి చట్టాలపై కనీస అవగాహన లేనివారు సభ్యులుగా వెళ్ళడం,ఎంతో తెలియకుండానే వారి పార్టీ నాయకులు ఇచ్చిన స్క్రిప్ట్ ను చదవడం పరిపాటిగా మారిందని,గతంలో గిడ్డి ఈశ్వరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇచ్చిన స్క్రిప్ట్ ను చదవాలని మీడియా ముఖంగా ఒప్పుకున్నారు.గిడ్డి ఈశ్వరి లాంటి నాయకురాలే స్క్రిప్ట్ పై ఆధారపడ్డారంటే శిరీష ఏమాత్రమని,స్పీకర్ అయ్యన్న పాత్రుడు కూడా శిరీషదేవి మాట్లాడడానికి ఎందుకు ఎక్కువసార్లు అవకాశం ఇస్తున్నారంటే ఇదే కారణమని, 1/70 భూబదలాయింపు నిషేధచట్టం సవరణ చేయాలని అయ్యన్న వ్యాఖ్యలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఏజెన్సీ బంద్ వరకు ఆదివాసీలు వెళ్లే సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సున్నితమైన అంశం వివాదం కాకుండా ఆదివాసీ చట్టాలను రక్షిస్తామని,గౌరవిస్తామని ప్రకటించిన విషయం విదితమే.ఇలాంటి సమయంలో దేవాలయం లాంటి శాసనసభలో అప్పన్న కోయ అనే ఆదివాసీ ఆదివద్దితో ఆదివాసీ చట్టాలను ఉల్లంఘించే పరిస్థితి ఆదివాసీ నేతలు తీసుకొచ్చారు.పాపం శిరీషదేవికి కాదు చాలా మందికి తెలియని విషయం భూబదలాయింపు నిషేధచట్టం (ఎల్టీఆర్ చట్టం)14 ఆగస్టు 1917 న 1/17 భూబదలాయింపు నిషేధచట్టం బ్రిటిష్ ప్రభుత్వమే తీసుకొచ్చిందని,స్వాతంత్ర్యం అనంతరం భారత్ ప్రభుత్వం 04 ఏప్రిల్ 1959 న 1/59 భూబదలాయింపు నిషేధచట్టం మరియు 22 డిసెంబర్ 1970 న 1/70 భూబదలాయింపు నిషేధ చట్టం తీసుకొని రావడం జరిగిందని, నాన్ ట్రైబల్స్ వారి అతి తెలివి తేటలతో 1952సం.కు ముందు నుండి ఏజెన్సీలో ఉంటున్న నాన్ ట్రైబల్స్ కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యే శిరీషదేవితో శాసన సభలో మాట్లాడించడం జరిగింది,కానీ షెడ్యూల్ ప్రాంతంలో ఎల్టీఆర్ చట్టం 1917 నుండే ఉందని, ప్రభుత్వం కూడా గిరిజనేతరులతో సమానమని సమత జడ్జిమెంట్ లో సుప్రీం కోర్టు చెప్పిన విషయం కూడా గుర్తు పెట్టుకోవాలని,ఆదివాసీలకు ప్రధానంగా వారు ఎన్నుకున్నా ప్రతినిధులు చాలా ప్రమాదం పొంచి ఉందని,గతంలో గిరిజనేతరులకు ఒకటిన్నర సెంట్ల భూమిని ఇవ్వాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏడుగురు ఆదివాసీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ వ్రాయడం జరిగింది.మొన్నటికి మొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేక ఉప కలెక్టర్ (గిరిజన సంక్షేమం)రద్దు చేయించినట్లు మాట్లాడారు,రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి గిరిజనేతరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వమనడం, రేపు ఏ ఎమ్మెల్యే ఏమి మాట్లాడుతారోనని ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారు,కానీ చట్టపరంగా గిరిజనేతరులకు సూది మోపేంత స్థలం కూడా షెడ్యూల్ ప్రాంతంలో లేదన్న విషయం ఆదివాసీ ప్రజాప్రతినిధులు,ఆదివాసీలు,పాలకులు,గిరిజనేతరులు,ఏజెన్సీలో పని చేసే ఉద్యోగులు తెలుసుకోవాలని ఆయన అన్నారు.

## కలెక్టరేట్ లో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

### మొల్ల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్ మార్చి 13:**విశాఖపట్టణం కలెక్టరేట్ లో కవయిత్రి, మొల్ల రామాయణం రచయిత్రి అయిన ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు గురువారం జరిగాయి. కుమ్మరి శాలివాహన సంఘం డైరెక్టర్ చిరంజీవులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె జీవిత విశేషాలను గుర్తు చేసుకున్నారు. మొల్ల రచనా శైలి సరళమైనదని, ఆమె జీవితం అనుసరణీయమైనదని ప్రశంసించారు. జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి బి. శ్రీదేవి, కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు, అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారు గిరిజనేతరుల పక్షం వహించడం మీకు న్యాయమనిపిస్తుందా!

**జై భీమ్ వెల్ఫేర్ సొసైటీ ఏఎస్ఆర్ జిల్లా ఇన్చార్జ్ వేములపూడి రామకృష్ణ(ఆర్ కే)**

**చింతపల్లి/గూడెం కొత్తవీధి, పెన్ పవర్ మార్చి 13:** రాష్ట్ర శాసనసభలో గిరిజనేతరులకు పక్కా గృహాలు నిర్మించుకోవడానికి అర్హత కల్పించాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి వాక్యానించటం సరైన విధానం కాదని ఇది ముమ్మాటికి గిరిజన చట్టాలు హక్కులను ఉల్లంఘించటమే అవుతుందని జై భీమ్ వెల్ఫేర్ సొసైటీ అల్లూరి సీతారామరాజు జిల్లా కన్వీనర్ వేములపూడి రామకృష్ణ తెలిపారు.ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ గిరిజన ప్రజల యొక్క కష్టాలు వారి బాధలు చట్టసభల్లో మాట్లాడి పరిష్కార మార్గం చూపించవలసిన ఎమ్మెల్యే గిరిజనేతరుల పక్షాన మాట్లాడటం సరైన పద్ధతి కాదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే గారు ఇది మీకు న్యాయం అనిపిస్తుందా అని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి ఓటు వేసి గెలిపించిన గిరిజనులను మోసగించడమే అవుతుందని అన్నారు. గిరిజన ప్రాంతంలో ఎన్నో సమస్యలు ఉండగా వాటిని మాట్లాడకుండా గిరిజనేతరులకు ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో హక్కు కల్పించమని అడగటం 1/70 చట్టాన్ని ధిక్కరించడమే అవుతుందని అన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలో రహదారులు లేక రోగులను డోలి కట్టుకొని ఆసుపత్రికి తరలిస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయని, ఈ వేసవి కాలంలో అనేక గ్రామాలలో మంచినీటి సమస్య ఏర్పడుతుందని, స్పెషల్ డీఎస్సీ, గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పన వంటి సమస్యలను వదిలివేసి గిరిజనేతరుల పక్షంగా మాట్లాడటం ఎవరిని సంతోష పెట్టడానికని ప్రశ్నించారు. 1/70 చట్టాన్ని సవరించాలని స్పీకర్ అయిన చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడిన మాటలకు 1/70 చట్టానికి కట్టుబడి ఉన్నామనే మాటలలో నిజం ఎంత ఉందని ప్రశ్నించారు. జీవో నెంబర్ 3 కి ప్రత్యామ్నాయం తీసుకొస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఆ వైపుగా ఆలోచన చేయటం మానేసిందని, గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్యలపై దృష్టి సారించి, సమస్యలకు పరిష్కారం చూపించాలని అన్నారు.



## విశాఖ ఉక్కు నూతన ఆపరేషన్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ పురుషోత్తమన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన స్టీల్ టి ఎన్ టి యు సి యూనియన్ నాయకులు



**గాజువాక పెన్ పవర్, మార్చి 13:**నూతనంగా నియమితులు అయిన ఆపరేషన్ డైరెక్టర్ ని చిరు సత్కరిస్తూ ప్లాంట్ లో ఎన్నో రోజులుగా మెయింటెనెన్స్ లేకపోవడం వల్ల కొన్ని ముఖ్యమైన విభాగాల్లో కొన్ని యాక్సిడెంట్స్ జరిగాయని దీన్ని నివారించేందుకు తగిన మెయింటెనెన్స్ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు . అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులు తొలగించరాదని వినతి పత్రం అందజేశారు. ఉక్కు కర్మాగార ప్రగతిలో కాంట్రాక్ట్ కార్మికుల పాత్ర చాలా ముఖ్యమైనదని మరియు కర్మాగారంలో వివిధ ప్రదేశాల్లో స్క్రాప్ మెటీరియల్ పడి ఉంది దాన్ని సేకరించి అమ్మినట్లయితే వేలకోట్ల రూపాయలను ఆర్జించవచ్చునని, తద్వారా ప్రొడక్షన్ ని పెంచవచ్చు సూచన చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ బాబు స్టీల్ టి ఎన్ టి యు సి యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి అధ్యక్షుడు గుమ్మడి నరేంద్ర కుమార్ టి ఎన్ టి యు సి యూనియన్ కార్యవర్గ సభ్యులు పెద్దాడ సోమినాయుడు పోట్ల శ్రీను అరుగుల మణికుమార్ మండవ రఘు ప్రసాద్ గొర్లె మధు గండేపల్లి రాము మడగల జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## వార్డు లో కార్పొరేటర్ తిప్పలవంశీ రెడ్డి పర్యటన





**గాజువాక పెన్ పవర్, మార్చి 13:**మహావిశాఖ నగరపాలక సంస్థ74వ వార్డు దయాల్ నగర్, పాత సంగంపాక గ్రామంలో 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి వార్డు లో పర్యటించారు .కార్యక్రమంలో భాగంగా నిర్మాణం లో ఉన్న కమ్యూనిటీ హాల్ పనులు పరిశీలించారు దానిలో భాగంగా త్వరలో సీ సీ రోడ్ మరియు కల్వర్టు పనులు ప్రారంభం అవుతాయన్నారు ఈకార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది, ఎస్ వై నాయుడు. దుర్గారెడ్డి. గ్రామ పెద్దలు, మహిళలు. యువకులు. గ్రామ కమిటీ వారు పాల్గొన్నారు.

# ఓడిపోయాక గుర్తొచ్చాయ్య... నాయనా సోషల్ మీడియాలో జగన్ పై సెటైర్లు



**గుంటూరు, మార్చి 13, పెన్ పవర్:** వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహనరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ప్రారంభోత్సవం నాడు అధ్యక్షుడు చేసే పనే కదా అనుకోవచ్చు. అలా అయితే ఇప్పుడు మాట్లాడుకోవలసిన పనేముంది.2011, మార్చి 12న యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అనగా వైఎస్సార్సీపీని ప్రారంభించారు. అంటే ఇప్పటికి 14 వార్షికోత్సవాలు జరిగాయి. అయితే వీటిలో ఇప్పటి వరకూ ఆ పార్టీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు అయిన జగన్ మోహనరెడ్డి ఎన్నిసార్లు జెండా ఎగరేశారో తెలుసా? రెండు లేదా మూడుసార్లు మాత్రమే?ఓ రాజకీయ పార్టీకి ఆవిర్భావ దినోత్సవం అన్నది చాలా ముఖ్యమైంది. అలాగే పార్టీ మీటింగ్‌లు, అప్పుడప్పుడు పార్టీ ప్లీనరీలు వంటివి చేస్తుంటారు. తెలుగుదేశం పార్టీ తమ వార్షిక వేడుకలు మహానాడు పేరుతో జరుపుకుంటుంది. జనసేన తొలిసారిగా ప్లీనరీని జరుపుకోబోతోంది. వైఎస్సార్సీపీ ఇంతకు ముందు రెండుసార్లు ప్లీనరీని నిర్వహించింది. ఇవాళ విజయవాడలోని పార్టీ కార్యాలయంలో జగన్ మోహనరెడ్డి తమ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పార్టీ జెండాను ఎగురేశారు.పార్టీ జెండాలను ఆయా పార్టీల అధ్యక్షులు తరచుగా ఏమీ ఆవిష్కరించరు కానీ ఆవిర్భావం రోజు మాత్రం తప్పనిసరిగా ఆ పనిచేస్తారు. కానీ 2011లో పార్టీని ప్రారంభించి హైదరాబాద్ జూబ్లిహిల్స్ లో కార్యాలయం ఏర్పాటు చేసినప్పుడు తొలిసారిగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఉపఎన్నికల్లో విజయం తర్వాత పార్టీ అడ్రెస్ విజయవాడకు మారింది. అక్కడ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినా జగన్ మోహనరెడ్డి మాత్రం పార్టీ కార్యాలయానికి ఎక్కువగా వెళ్లలేదు. ఈ పద్నాలుగేళ్లలో ఆయన జెండాను ఆవిష్కరించింది. పార్టీ కండువాను ధరించింది చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే.తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి 2014లో హైదరాబాద్ లో శాసనసభ లో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో జగన్ మోహనరెడ్డి పార్టీ కండువాను ధరించారు. ఆ తర్వాత ఎప్పుడూ లేదు. 2019 ఎన్నికలకు ముందు గుంటూరులో నిర్వహించిన ప్లీనరీలో కూడా పార్టీ కండువా వేసుకోలేదు. 2019 ఎన్నికల్లో భారీ విజయం సాధించి అసెంబ్లీకి వచ్చేప్పుడు కూడా వేసుకోలేదు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు.. అంతకు ముందు చాలా తక్కువగా మాత్రమే పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆయన.. సీఎం అయిన తర్వాత ఇక పార్టీ కార్యాలయం వైపే చూడలేదు. చాలా సార్లు విజయవాడ కార్యాలయంలోనూ.. ఆ తర్వాత తాడేపల్లి బైపాస్ కార్యాలయాల్లోనూ సజ్జల రామకృష్ణారెడ్డి, ఇతర సీనియర్ నేతలే జెండాను ఆవిష్కరించారు.జగన్ మోహనరెడ్డికి జనంలో ఉన్న చరిష్మా వల్ల ఆయన తిరుగులేని మెజార్టీ సాధించారు కానీ.. ఆయన పార్టీని మాత్రం? జనరల్‌గా పార్టీని నడిపించే ప్రిన్సిపల్స్ ప్రకారం నడపలేదు. వైఎస్సార్సీపీకి కూడా హై లెవల్ నాయకుల కమిటీ ఉంది కానీ వాళ్లు సమావేశం అయ్యేది తక్కువ. వాళ్లతో జగన్ మీటింగ్ పెట్టేది మరీ తక్కువ . ఇక పార్టీ కార్యవర్గం, విస్తృత స్థాయి సమావేశాలు, పార్టీ అనుబంధ విభాగాలు మీటింగ్స్ గురించి మాట్లాడుకోవడానికి ఏం లేదు. వైఎస్సార్సీపీలో రాజకీయ వ్యవహారాలు అప్పట్లో ఉన్న త్రిమూర్తులు సజ్జల, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి చూసుకునేవారు. విజయసాయిరెడ్డి పూర్తిగా ఉత్తరాంధ్రను.. వైవీ గోదావరి , రాయలసీమలను చూస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా నాయకుల వ్యవహారాలను సజ్జల చూసేవారు. అలాగే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వానికి– పార్టీకి మధ్య వారధిగా కూడా సజ్జలనే ఉన్నారు. ఇక జగన్ కుటుంబ ఆంతరంగిక బృందంలో చెవిరెడ్డి ఉంటూ.. పార్టీకి సంబంధించిన సర్వేలు, ఫీడ్‌బ్యాక్ మెకానిజం చూసేవాళ్లు. మొత్తం మీద పార్టీ సెటప్ ఇదే. అధికారంలోకి వచ్చిన తర్వాత అయితే ఆయన పూర్తిగా పార్టీకి అందుబాటులో లేరు.ముఖ్యమంత్రిగా రాష్ట్రం మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి పార్టీ కార్యకలాపాల్లో ఉండకూడదని నిర్ణయించుకున్నారని వైసీపీ నేతలు కవర్ చేయడానికి ప్రయత్నిస్తారు కానీ అదంత సమంజసంగా అనిపించదు. వైఎస్ జగన్ పార్టీని వద్దనుకోలేదు. పైగా ఆయన ఇంత వరకూ చరిత్రలో లేని విధంగా ఆ పార్టీకి జీవితకాల అధ్యక్షుడిగానూ ప్రకటించుకున్నారు. అయితే ఎలక్షన్ కమిషన్ ఒప్పుకోలేదు అది వేరే సంగతి. జాతీయ పార్టీల్లో పార్టీ అధ్యక్షులుగా లేని సీఎంలు.. పార్టీ కార్యక్రమాలకు హాజరవుతారు. అంతెందుకు ప్రధాని నరేంద్ర మోదీ సైతం బీజేపీ జాతీయ ప్లీనరీలో పాల్గొంటారు. ఇతర మీటింగ్‌లకు వెళతారు. తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పుడు అలాగే చేస్తున్నారు. చంద్రబాబు తెలుగుదేశం అధ్యక్షుడు, సీఎం కూడా ఆయన ఈ దఫా కూడా చాలాసార్లు పార్టీ ఆఫీసుకు వెళ్లారు. అంతకు ముందూ చేశారు. అంతెందుకు జగన్ తండ్రి, వైఎస్ రాజశేఖరరెడ్డి సైతం సీఎంగా పార్టీ కార్యక్రమాలకు అటెండ్ అయ్యారు.ఈ విషయంపై పార్టీలో చర్చ జరిగినా ఆ విషయాన్ని ధైర్యంగా జగన్ కు చెప్పగలిగే వాళ్లు అప్పట్లో లేరు. కేవలం జగన్ ఇమేజ్ మీదనే తాము గెలిచాం కానీ.. గ్రామ, మండల , జిల్లా స్థాయిలో పార్టీ కార్యకలాపాలు లేవని ఆ పార్టీ నేతలు అంటుండేవారు. పార్టీలో సీనియర్ నేతగా ఉన్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పార్టీ ఆర్గనైజేషన్ ను బలపరచడానికి కొంత ప్రయత్నం చేసినప్పటికీ.. అదేమీ సక్సెస్ కాలేదు.2024లో ఘోరమైన ఓటమి తర్వాత పార్టీ అధినేత జగన్ మోనహరెడ్డిలో కొంత మార్పు వచ్చింది అనుకోవచ్చు. ఓడిపోయిన వెంటనే ఆయన పార్టీ నేతల మీటింగ్ పెట్టారు. ఇక నుంచి నేను మీ తోనే అని చెప్పారు. ఎక్కువగా పార్టీ నేతలను కలిశారు. ఐదేళ్ల పోరాటం చేద్దాం అని చెప్పారు. అంతే కాదు.. మొన్న అసెంబ్లీకి వైసీపీ కండువాను మెడలో వేసుకొని వచ్చారు. బహుశా ఈ 14 ఏళ్లలో ఆయన్ను పార్టీ కార్యకర్తలు ఓ 2–3 సార్లు మాత్రమే అలా కండువాతో చూసి ఉంటారు అంతే. ఇప్పుడు తరచుగా పార్టీ కార్యాలయానికి కూడా వస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ కార్యాలయం ఆయన ఇంటి ప్రాంగణంలోనే ఉంది. ఒకప్పుడు సీఎం క్యాంప్ ఆఫీసుగా పనిచేసిన కార్యాలయాన్నే ఇప్పుడు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యాలయంగా మార్చారు. ఆయన ఇప్పుడు తరచుగా అక్కడకు వస్తున్నారు నేతలతో మాట్లాడుతున్నారు. చాలా మారిపోయారు. ఆ మార్పులో భాగమే.. ఇప్పుడు పార్టీ జెండా ఎగరేయడం. ఓడిపోయాక కానీ పార్టీని పట్టించుకోవాలని తెలిసిరాలేదు అని కొంతమంది సణుగుతుంటే.. ఏదైతే ఏంటి మాకు కావలసింది ఇదే అని ఆ పార్టీ కార్యకర్తలు ఖుషీ అవుతున్నారు.

# తిరుమలలో నెయ్యి కష్టాలు

**తిరుమల, మార్చి 13, పెన్ పవర్:**తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రసాదాలకు నెయ్యి సేకరణ రోజు రోజు కష్టంగా మారుతోంది. సరిపడా నెయ్యి అందుబాటులో లేకపోవడంతో ప్రసాదాల తయారీలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. మరోవైపు నెయ్యి కొరతను పసిగట్టిన అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇతర సంస్థల నుంచి నెయ్యి సేకరణకు చర్యలు తీసుకుంటున్నారు.తిరుమల శ్రీవారి ప్రసాదం (లడ్డూ) అంటే ఇష్టపడని వారు ఉండరు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి ప్రసాదానికి ప్రియులు ఉన్నారు. శ్రీవారి ప్రసాదమంటే అమృతంగా భావించిన వారు ఉన్నారు. ఆ ప్రసాదం దొరకడం కూడా పూర్వ జన్మ శుక్రుతమనుకునేవారు కూడా ఉన్నారు. ప్రపంచ అభిమానులు ఉన్న ఈ శ్రీవారి ప్రసాదం తయారీ చేయడానికి కీలకమైన పదార్థం నెయ్యి ఇప్పుడు తగినంత అందుబాటులో లేదు. నెయ్యి సేకరణ కష్టంగా మారింది. గత పది రోజులుగా టీటీడీ ఆధీనంలో ఉన్న తిరుమలతో పాటు తిరుపతి, పరిసర ఆలయాలకు సరిపడా నెయ్యి సరఫరా జరగటం లేదు. దీంతో శ్రీవారి ప్రసాదం తయారీలో ఇబ్బందులు తలెత్తున్నాయి.శ్రీవారి ప్రసాదం విషయంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్ద ఎత్తున రగడ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ప్రకటన చేశారు. దీంతో ఈ అంశం రాష్ట్రంలో సంచలనం అయింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ ఏకంగా దీక్ష చేయడం, అలాగే తిరుమల వెళ్లి బహిరంగ సభ పెట్టి సనాతన ధర్మ పరిరక్షణను కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా తిరుమల వెళ్తానని ప్రకటించడం, అప్పుడు డిక్లరేషన్ అంశం తెరపైకి రావడం, ఆ తరువాత అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ఆయన తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల వెళ్లి ప్రమాణం చేయడం, పోలీసులు అడ్డుకోవడం ఇలా కొన్ని రోజుల పాటు రాష్ట్రంలో ఇదే అంశం చర్చ జరిగింది. అయితే చివరికి సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో రాష్ట్రంలో చర్చకు ఫుల్‌స్టాప్ పడింది. ప్రస్తుతానికి సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ జరుపుతుంది.ప్రస్తుతం శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యి కొరత ఏర్పడింది. తిరుమలలో రోజూ ప్రసాదాల తయారీకి 14 టన్నుల నెయ్యి అవసరం అవుతుంది. ప్రస్తుతం టీటీడీకి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్), ఢిల్లీకి చెందిన ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేస్తున్నాయి. కెఎంఎఫ్ నుంచి వచ్చే ఒక్కొక్క లారీలో 40 నుంచి 50 టన్నుల నెయ్యి ఉంటుంది. దీని నాణ్యతను ల్యాబ్‌లో నిర్ధారించేందుకు దాదాపు రోజున్నర (36 గంటల) పడుతుంది.గతంలో టీటీడీ నెయి నిల్వ కేంద్రంలో ముందస్తుగా 40 నుంచి 50 టన్నుల నెయ్యి నిల్వ చేయడంతో కొరత సమస్య రాలేదు. కానీ ప్రస్తుతం అలా జరగటం లేదు. ముందస్తు నిల్వ కింద నెయ్యిని నిల్వ చేయటం లేదు. ఇటీవలి ఒక రోజు నెయ్యి సరఫరా ఆలస్యమైంది. దీంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు లడ్డూ తయారీకి సంబంధించిన బూందీ పోటు తయారీ ఆగింది. వేసవిలో భక్తులు రద్దీ ఉంటుంది. దీంతో లడ్డూ ప్రసాదాలు తయారీకి భారీగా నెయ్యి అవసరం ఏర్పడుతుంది. అయితే ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయకపోతే ఇబ్బందులు తప్పేలా లేవని టీటీడీ ఉద్యోగులు చెబుతున్నారు.తిరుపతిలోని స్థానిక ఆలయాల్లోనూ నెయ్యి సరఫరా తగ్గడంతో తిరుచానూరు ఆలయం నుంచి కొద్ది మేర పంపుతున్నారు. సరఫరాదారుల సంఖ్య పడిపోవడంతో కూడా నెయ్యి కొరతకు ఒక కారణమని టీటీడీ ఉద్యోగి చెప్పారు. అయితే టీటీడీ ప్రొక్యూర్‌మెంట్ (సేకరణ) డిప్యూటీ ఈవో ప్రసాద్ నెయ్యి కొరతపై స్పందిస్తూ త్వరలోనే ఇతర సంస్థల నుంచి నెయ్యి సేకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అప్పటి వరకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అయితే శ్రీవారి ప్రసాదాలకు ఎటువంటి లోటు లేకుండా చేయాలని భక్తులు అంటున్నారు.

# టీడీపీకి ట్రబుల్ షూటర్ కావలెను...

**విజయవాడ, మార్చి 13, పెన్ పవర్:**
ఏపీ రాజకీయాలు గమనిస్తున్న వాళ్లకి స్పష్టంగా ఒక విషయం అయితే అర్థమవుతోంది. టీడీపీలో నెమ్మదిగా సీనియర్లను పక్కన పెడుతూ యువరక్తాన్ని పార్టీలోకి ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వంలోని కీలక పదవులు వాళ్లకే దక్కుతున్నాయి. 2024 ఎన్నికల్లో గెలిచాక అధిక శాతం మంత్రి పదవులు యువకులకు కొత్తగా ఎమ్మెల్యేలగా ఎన్నికైన వాళ్లకు దక్కాయి. ప్రస్తుత జనరేషన్‌కి ఇది కరెక్టే. కానీ దీనిలో ఒక చిన్న ఇబ్బంది కూడా కనిపిస్తోంది. చాలామంది సీనియర్లు సైలెంట్ అయిపోవడంతో కీలకమైన అంశాల్లో ఇంకా చెప్పాలంటే ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైనప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో తడబాటు కనిపిస్తోంది. సంక్షోభాన్ని పరిష్కరించి పరిస్థితులను పార్టీకి అనుకూలంగా మార్చే ట్రబుల్ షూటర్స్ కరవైపోయారు. ఏదైనా ఇబ్బంది కరమైన పరిస్థితి ఎదురైనప్పుడు పరిష్కరించాలంటే దానికి కచ్చితంగా సీనియారిటీ కావాలి. ప్రత్యర్థి పార్టీలు ఏదైనా అంటే కౌంటర్ ప్రెస్‌మీట్ పెట్టి ఇటువైపు నుంచి మరో తిట్టే వాళ్లే ఉంటున్నారు. కానీ ఆ విమర్శలను పార్టీకి అనుకూలంగా మార్చే నైపుణ్యం సీనియారిటీతోనే వస్తుంది. ప్రస్తుత టిడిపిలో అది లోపించిందన్న అభిప్రాయం ఉంది. ఒకప్పుడు చంద్రబాబుకి అండగా ఎర్రన్నాయుడు, కడియం శ్రీహరి, అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు, లాల్ జన్ బాషా లాంటి నేతలు ఉండేవారు. తర్వాత కాలంలో దేవినేని ఉమా, తలసాని శ్రీనివాస్ యాదవ్, మోత్కుపల్లి నరసింహులు ఇలా లిస్టు పెద్దగానే ఉండేది. ఇప్పుడు పార్టీలో ఉన్నవాళ్లు ఎక్కువ మంది వ్యాపారస్థులు, యువకులు కావడంతో ఆ ట్రబుల్ షూటర్ స్థానం లోపించిందన్న మాటలు పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. టిడిపి ఇటీవల కాలంలో రెండు ఘటనల్లో సీనియరిటీ లేమిని ఎదుర్కొంది. మొదటిది గ్రూప్ 2 ఎగ్జామ్స్‌కు సంబంధించిన ఇష్యూ. రెండోది గుంటూరు మిర్చి యర్డు అంశం. గ్రూప్ 2 ఎగ్జామ్స్‌కు సంబంధించి ఉన్న ఇబ్బందులను, రిజర్వేషన్ వివాదాన్ని నారా లోకేష్ దృష్టికి సరైన సమయంలో అధికారులు తీసుకెళ్లలేదని అంటారు. ఆ తర్వాత జరిగిన తతంగం అందరికీ తెలిసిందే. తాము ఇచ్చిన జీవో 77కు విరుద్ధంగా తామే ఇచ్చిన నోటిఫికేషన్ కావడంతో విపక్ష వైసిపి దీనిలో పెద్దగా కలుగజేసుకోలేదు. కానీ టిడిపికి చాలా ఇబ్బంది కలిగించే పరిణామాలే గ్రూప్ 2 పరీక్ష నిర్వహణలో ఉన్నాయి. దాదాపు 90 వేలమంది అభ్యర్థులకు సంబంధించిన అంశం కావడంతో వారిలో ఎంత మందిలో ఇంకా దీనిపై వ్యతిరేకత ఉందో బయటకు తెలియని పరిస్థితి. ఈ ఇష్యూని డీల్ చేయడంలో కూటమి ఫెయిల్యూర్ అనే చెప్పాలి. రెండోది గుంటూరు మిర్చి యార్డ్‌లో జగన్ నిరసనకు వెళ్లిన అంశం. మిర్చి రేటు పెంపు అంశంలో తన నిరసన తర్వాతే కేంద్రంతో మాట్లాడిన టిడిపి ప్రభుత్వం ఆచరణలోకి తెచ్చిందని ఆ క్రెడిట్ తమదేనని వైసిపి ఓన్ చేసుకుంది. దీనిపై ఒకటి రెండు ప్రెస్ మీట్‌లు పెట్టి జగన్‌ని విమర్శించడం మినహా పెద్దగా చేసింది ఏమి లేదు. ఇలాంటి అంశాల్లోనే సీనియారిటీ అనేది పనికొస్తుంది. జరిగిన ఇష్యూలోని అన్ని వివరాలను పార్టీకి అనుకూలంగా మార్చుకుంటూ ప్రజల్లో అవగాహన పెంచడం సీనియర్ల వల్ల మాత్రమే అయ్యే పని. 'కాంగ్రెస్‌లో సీనియర్ మోస్ట్ లీడర్, తమిళనాడుకు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కామరాజ్ రూపొందించిందే కామరాజ్ ప్లాన్. దీని ప్రకారం సీనియర్లు ప్రభుత్వ పదవులు నుంచి దిగిపోయి పార్టీకి పరిమితం కావాలి యంగ్ జనరేషన్ మంత్రి పదవిలో ఉండాలి. స్వయంగా తానే ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయి 1963లో ఈ ప్లాన్ ప్రకటించారు. నిజానికి ఇది లాల్ బహదూర్ శాస్త్రి, తర్వాత ఇందిరాగాంధీని ప్రధానులు చేయడానికి మొరార్జీ దేశాయ్‌ని దెబ్బ కొట్టడానికి తీసుకొచ్చిన ప్లాన్ అనే విమర్శలు కూడా ఉన్నాయి. కానీ ఇందిరా గాంధీకి తర్వాత కాలంలో ఇది ఎంతో ఉపయోగపడింది. మరి ఇలాంటి సమయంలో సీనియర్లు అందర్నీ పక్కన పెట్టేయడం టిడిపి వేస్తున్న సరైన స్టెప్పో కాదో భవిష్యత్ రాజకీయాలే నిర్ణయిస్తాయి.

# విజయసాయి అప్రూవర్ గా మారుతున్నారా...

**విజయవాడ, మార్చి 13, పెన్ పవర్:** వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి మనసులో తాను లేనన్న విషయం తెలియగానే మనసు విరిగిపోయిందని వైసీపీలో తను ఒక్కొక్క మెట్టు దిగుతున్న కొద్ది కొంతమంది ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ జగన్ చుట్టూ ఒక కోటరీ లా తయారయ్యారని " వైసిపి మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు. పార్టీ నుంచి బయటికి వెళ్లిపోతున్న టైంలో అధినాయకత్వంపై ఎలాంటి విమర్శలు చేయని సాయి రెడ్డి విజయవాడలో సిఐడి ముందు విచారణకు హాజరైన సమయంలో మీడియా ముందు తన వేదనంతా బయట పెట్టేశారు. కాకినాడ పోర్టులో వాటాలను విజయసాయిరెడ్డి, అల్లుడి సోదరుడు శరత్ చంద్రరెడ్డి,వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్‌రెడ్డి బలవంతంగా లాగేసుకున్నారని పోర్టు యజమాని ఐ.ఎ రావు సిఐడికి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు పెట్టి సీఐడీ నోటీసులు అందజేసింది. మొదట్లో చంద్రబాబు నాయుడిపై విజయ సాయిరెడ్డి నిప్పులు చెరిగారు. అది గతం ఇప్పుడు ఆయన వైసీపీ మాజీ నేత. అందుకే కానీ బుధవారం విచారణకు హాజరైన తర్వాత ఆయన శైలి మారిపోయింది. ప్రధానంగా వైసిపి హైకమాండ్‌ని టార్గెట్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు.కాకినాడ పోర్టు వివాదంలో తన పాత్ర లేదని చేసిందంతా వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి అని చెప్పారు. వాళ్లు అమెరికా వెళ్ళినప్పుడు కేసు వేసిన కె.వి రావు ఇంట్లోనే ఉండేవారిని ఆరోపించారు విజయసాయిరెడ్డి. అలాగే ఈ కేసుకు సంబంధం లేని మద్యం స్కాంపై కూడా మాట్లాడుతూ అప్పటి జగన్ ప్రభుత్వం అడ్వైజర్ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కనుసన్నల్లోనే వ్యవహారం నడిచిందని బాంబు పేల్చారు. ఆ కేసులో కూడా విజయసాయిరెడ్డి సహా వైసీపీకి చెందిన చాలా ముఖ్యమైన వాళ్ళ పేర్లు ఉన్నాయి. దీనిపై సిట్ వేశారు ప్రస్తుతం విచారణ సాగుతోంది. త్వరలోనే కొన్ని పెద్ద తలకాయల అరెస్టులు తప్పవని అంటున్నారు.వైసీపీ నుంచి ఎవరైనా తనపై విమర్శలు చేస్తే చాలా విషయాలు మాట్లాడతా అంటూ విజయసాయిరెడ్డి వార్నింగ్ పంపించారు. దీనితో విజయసాయిరెడ్డి త్వరలో అప్రూవర్‌గా మారతారా అంటూ ఏపీ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. విచిత్రంగా సాయి రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేసినా పార్టీ నుంచి పెద్ద లీడర్లు ఎవరూ ఇంతవరకూ స్పందించలేదు. దాంతో విజయసాయి రెడ్డి దగ్గర పార్టీకి చెందిన చాలా రహస్యాలు ఉన్నాయన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. పార్టీ వదిలి తాను వెళ్తాను అన్నప్పుడు "తనకు విశ్వసనీయత లేదని, భయపడ్డానని, ప్రలోభాలకు లొంగి పోయానని " జగన్ అన్నారు. కానీ తనకు అలాంటివేవీ లేవని.. సిబిఐ,ఈడీ కేసులు ఉన్నా భయపడలేదని చెప్పుకొచ్చారు విజయసాయి రెడ్డి. జగన్ చుట్టూ ఏర్పడిన కోటరీ ఆయనకు వాస్తవాలు తెలియకుండా చేస్తుందని ఆరోపించారు. నాయకుడు చెప్పుడు మాటలు వినడం మొదలుపెడితే పార్టీకి ప్రజలకు తీవ్ర నష్టమని హెచ్చరించారు. గత మూడున్నర ఏళ్లుగా అవమానాలు ఎదుర్కొంటూ వచ్చానని సాయిరెడ్డి అన్నారు. సజ్జల రామకృష్ణ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఒకోను ఉద్దేశించి విజయ సాయిరెడ్డి ఈ కామెంట్స్ చేశారని సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. విజయ సాయి రెడ్డిని ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించి వైవి సుబ్బారెడ్డిని పంపించారు. ఢిల్లీలోనూ వైవి సుబ్బారెడ్డికి ప్రాధాన్యత పెంచారు. సీఎం క్యాంపు కార్యాలయంలో మొత్తం సజ్జలదే హవా కావడం తనను దూరం పెట్టారనేది విజయసాయి రెడ్డి అభిప్రాయం. అధినాయకుడు జగన్ దగ్గరే తనకు విలువ లేదని తెలిసి మనసు విరిగిపోయిందని ఆయన మొదటిసారిగా మీడియా ముందు బాధ వెళ్లబుచ్చారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే త్వరలోనే విజయ సాయి రెడ్డి తనపై నమోదైన కేసుల్లో అప్రూవర్‌గా మారే అవకాశం లేకపోలేదని అంటున్నారు. అదే గనుక జరిగితే వైసీపీలో పెద్ద తలకాయలకు చాలా ఇబ్బందులు తప్పవని అప్పుడే రాజకీయ వర్గాల్లో చర్చలు ఊపందుకున్నాయి.

# పవన్ కళ్యాణ్ శాఖలో లోకేష్ చొరవ

**విజయవాడ, మార్చి 13, పెన్ పవర్:** నారా లోకేష్ క్షమాపణ చెప్పారు. నల్లమల లోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం కాశీనాయన సత్రాన్ని అటవీ అధికారులు కూల్చేశారు. నిరంతర అన్నదానం జరిగే కట్టడాలు కూడా ఇందులో ఉన్నాయి. టైగర్ జోన్ ఏర్పాటు, అటవీ శాఖ నిబంధనల వల్ల ఫారెస్ట్ అధికారులు నల్లమల అటవీ ప్రాంతంలోని కాశీనాయన ఆశ్రమాన్ని కూల్చేశారు. దీనిపైనే నారా లోకేష్ క్షమాపణ చెబుతూ ప్రజల మనోభావాల్ని విజ్ఞప్తులను అధికారులు దృష్టిలో పెట్టుకుని ఉంటే బాగుండేదని.. ఈ ఘటన కు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అలాగే కూల్చేసిన కట్టడాలని తిరిగి తాను నిర్మిస్తానని భక్తులకు హామీకు ఇచ్చారు.నారా లోకేష్ ప్రకటన భక్తులకు ఊరట కలిగించిన మాట వాస్తవమే కానీ ఆ శాఖ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి చెందింది కావడం విశేషం. అటవీ శాఖ బాధ్యతలు ప్రస్తుతం ఆయన నిర్వహిస్తున్నారు. కాశీనాయన కట్టడాలని కూల్చేయొద్దు అంటూ పవన్ కళ్యాణ్ కి ఇప్పటికే చాలా వినతులు అందాయి. కానీ ఆయన నుండి స్పందన రాలేదు. ఇప్పుడు విద్యా, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఎంటర్ కావడం తో భక్తులకు ఊరట కలిగింది. కానీ ఇలా జనసేనకు చెందిన మంత్రిత్వ శాఖలో నారా లోకేష్ ఎంట్రీ ఇవ్వడం ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. గతంలో హోంశాఖ బాధ్యతలు టిడిపి సరిగా నిర్వహించడం లేదంటూ హోం మంత్రి అనితను పవన్ కళ్యాణ్ బహిరంగంగానే విమర్శించిన ఘటన ఇంకా ఎవరూ మరువలేదు.తాను గనుక హోంశాఖ తీసుకుంటే పరిస్థితి వేరేలా ఉంటుందని కూడా పవన్ కళ్యాణ్ అప్పట్లో ప్రత్యర్థులకు వార్నింగ్ ఇచ్చారు. కానీ ఇలా వేరే మంత్రిత్వ శాఖ గురించి బహిరంగంగా పవన్ కళ్యాణ్ మాట్లాడడం పై అప్పట్లో పెద్ద చర్చే జరిగింది. ఇప్పుడు ఆయనకు సంబంధించిన శాఖలో నారా లోకేష్ ఎంట్రీ ఇవ్వడంపై అది కూడా జనసేన ప్లీనరీకి ఒక్కరోజు ముందు ఈ పరిణామం జరగడంతో ఏపీ రాజకీయాలు కొత్త చర్చ మొదలైంది. కానీ ఇంత ముఖ్యమైన విషయంలో పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించలేదు అనేది కాశీనాయన భక్తులకు అర్థం కావడం లేదు.ఉమ్మడి నెల్లూరు జిల్లా బెడుసుపల్లిలో 1895లో పుట్టిన కాశీ రెడ్డి బాల్యంలోనే ఆధ్యాత్మిక చింతనలో పడ్డారు. దేశంలోని అనేక తీర్థాలు పుణ్యక్షేత్రాలు సందర్శించి కాశి నాయనగా మారారు. ఆయన పేరు మీద రాష్ట్రంలో అనేక ఆశ్రమాలు వెలసాయి. కడప జిల్లాలోని బద్వేలు సమీపంలో ఉన్న ఆశ్రమం అతి ముఖ్యమైనది. ఇక్కడ నిత్య అన్నదానం జరుగుతూ ఉంటుంది. దానికి సంబంధించిన ఏర్పాట్లు తాను బతికి ఉండగానే కాశి నాయన 104 ఏళ్ల వయస్సు లో 1999లో దేహం చాలించారు. ఆయన పేరు మీద అప్పటి ప్రభుత్వం ఒక మండలాన్ని కూడా ఏర్పాటు చేసింది. రాయలసీమ ప్రాంతంలో కాశీనాయనకు ఎంతో మంది భక్తులు ఉన్నారు. ఇప్పుడు అటవీ నిబంధనల పేరుతో ఆయన ఆశ్రమాన్ని అన్నదాన సత్రాన్ని అటవీ అధికారులు కూల్చేయడం పై ఆందోళన మొదలైంది. ప్రస్తుతం లోకేష్ ఎంట్రీ ఇవ్వడంతో ఆ ఆందోళన సద్దుమణిగినా అది పవన్ కళ్యాణ్ కు చెందిన శాఖ కావడంతో జనసేన దీనిపై ఎలా స్పందిస్తుందో చూడాలి అంటున్నారు రాజకీయ పరిశీలకులు.

# మళ్లా పాత నేతలకు లైన్ క్లియర్

**రాజమండ్రి, మార్చి 13, పెన్ పవర్:** భారతీయ జనతా పార్టీలోని సీనియర్ నేత సోము వీర్రాజు ఎమ్మెల్సీగా ఎన్నికవుతున్నారు. మరో రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించనున్నారు. అయితే సోము వీర్రాజు సరే.. మరో కీలక నేత జీవీఎల్ నరసింహారావు మాటేంటి? అన్న చర్చ పార్టీలో నడుస్తుంది. వీర్రాజు మాదిరిగానే త్వరలోనే జీవీఎల్ కు కూడా పదవి దక్కుతుందన్న అంచనాలు పార్టీలో ఊపందుకున్నాయి. సోము వీర్రాజు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాసనమండలిలో కాలు మోపినట్లుగానే జీవీఎల్ నరసింహారావును కూడా కీలకపదవి వరించడానికి సిద్ధంగా ఉందన్న ప్రచారం ఊపందుకుంది. నిజానికి బీజేపీలో సోము వీర్రాజు, జీవీఎల్ నరసింహరావు, విష్ణువర్ధన్ రెడ్డి వంటి నేతలు యాంటీ టీడీపీగా ముద్రపడ్డారు. వీరికి పదవులు కూటమి ప్రభుత్వంలో లభించవని అందరూ భావించారు. ఒకవేళ బీజేపీ కేంద్ర నాయకత్వం ప్రతిపాదించినా అందుకు చంద్రబాబు అంగీకరించరని తెలుగు తమ్ముళ్లతో పాటు బీజేపీలోని మరొక వర్గం కూడా గట్టిగా విశ్వసించింది. ఎందుకంటే ప్రో జగన్ గా ముద్రపడిన ఈ నేతలకు పదవుల విషయంలో చంద్రబాబు మోదీ, అమిత్ షా ల వద్ద అభ్యంతరం చెబుతారని అంచనా వేసింది. అయితే చంద్రబాబును ఒప్పించి కేంద్ర నాయకత్వం నేరుగా సోము వీర్రాజును ఎమ్మెల్సీగా ఎంపిక చేయడానికి సిద్ధమయింది. అంటే బీజేపీ కేంద్ర నాయకత్వం ఈ బ్యాచ్ ను వదులుకునేందుకు సిద్ధంగా లేదన్న విషయం స్పష్టంగా అర్థమవుతుంది. కేంద్రంతో నిధుల అవసరం కూడా ఉండటంతో చంద్రబాబు కూడా ఏమీ చేయలేని పరిస్థితి. ఇక సోము వీర్రాజుకు పదవి వచ్చింది కాబట్టి తర్వాత నేత జీవీఎల్ నరసింహారావు అని అంటున్నారు. తొలి నుంచి పార్టీలో ఉంటూ ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న నేతలకు ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ కేంద్ర నాయకత్వం నిర్ణయించుకున్నట్లు తెలిసింది. మిత్రపక్షంలో ఉన్నప్పటికీ తమ మాట చెల్లుబాటు అయ్యేలా ఢిల్లీ నుంచి అధినాయకత్వం పావులు కదుపుతున్నట్లే కనపడుతుంది. రానున్న కాలంలో ఖాళీ అయ్యే ప్రతి ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవుల్లో బీజేపీ తన భాగాన్ని కోరుకుంటుంది. అందులో ఎటువంటి సందేహం లేదు. రానున్న కాలంలో ఖాళీ అయ్యే పదవుల్లో జీవీఎల్ నరసింహారావుకు కూడా పదవి లభించడం ఖాయమని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి. బీజేపీ అధ్యక్ష పదవి నుంచి పురంద్రీశ్వరిని తప్పించి ఆమె స్థానంలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ను ఎంపిక చేయాలన్న ఉద్దేశ్యంతో అధినాయకత్వం ఉందని తెలిసింది.

# వీళ్ళు మళ్ళీ కలిశారు: హండ్రెడ్ లీగ్‌లో కూడా ఒకే గూటికి చేరిన దిగ్గజాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్, న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్ కేన్ విలియమ్సన్ మధ్య విడదీయలేని బంధం ఉందేమో అనిపిస్తుంది. వీరిద్దరూ కలిసి ముచ్చటగా మూడోసారి ఆడనున్నారు. ఐపీఎల్, పాకిస్థాన్ సూపర్ లీగ్ తర్వాత ఇంగ్లాండ్ లో జరగబోయే ది హండ్రెడ్ లీగ్ కలిసి ఆడేందుకు సిద్ధమయ్యారు. బుధవారం (మార్చి 13) ది హండ్రెడ్ లీగ్ లో ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌ను లండన్ స్పిరిట్ తీసుకుంది. అంతకముందు లండన్ స్పిరిట్ విలియంసన్ తో ఒప్పందం కుదుర్చుకుంది. వీరిద్దరూ మరోసారి కలిసి ఆడడం విశేషం.

ఇటీవలే 2025 పాకిస్థాన్ సూపర్ లీగ్ లో కరాచీ కింగ్స్ తరపున ఈ జోడీ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అంతకముందు ఐపీఎల్ లో సన్ రైజర్స్ తరపున వార్నర్, విలియంసన్ సేవలను మర్చిపోలేం. ఈ ద్వయం ఎన్నో సీజన్ లు హైదరాబాద్ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించారు. కెప్టెన్ గా, బ్యాటర్ గా ఇద్దరిది అద్భుతమైన ప్రస్థానం. న్యూజిలాండ్ సెంట్రల్ కాంట్రాక్ట్ వదులుకున్న తర్వాత విలియంసన్ ప్రపంచ లీగ్ లు ఆడేందుకు ఆసక్తి చూపిస్తున్నాడు. మరోవైపు వార్నర్ అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఫ్రాంచైజీ క్రికెట్ ఆడతానని స్పష్టం చేశాడు. వీరిద్దరూ 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ లో అమ్ముడు పోకపోవడం విచారకరం. 2025 పాకిస్థాన్ సూపర్ లీగ్ లో ప్లాటినం డ్రాఫ్ట్‌లో 44 మంది ఆటగాళ్లలో వార్నర్ కూడా ఉన్నాడు. రిటైర్మెంట్ తర్వాత బిగ్ బాష్ లీగ్ ఆడుతూ బిజీగా ఉన్న వార్నర్ త్వరలో జరగబోయే పాక్ లీగ్ లో తొలిసారి కనిపించబోతున్నాడు. న్యూజిలాండ్ వెటరన్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ ప్లాటినం రౌండ్‌లో అమ్ముడుపోలేదు. అయితే అతన్ని డైమండ్ రౌండ్‌లో కరాచీ కింగ్స్ దక్కించుకుంది.

వార్నర్ బిగ్ బాష్ లీగ్ తో అద్భుతమైన ఫామ్ లో ఉన్నాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లలో 54 సగటుతో 324 పరుగులు చేశాడు. సిడ్నీ థండర్ తరపున ఆడుతున్న వార్నర్.. మూడు అర్ధ సెంచరీలు చేశాడు. ఐపీఎల్ లో అమ్ముడుపోని వార్నర్.. పాకిస్థాన్ సూపర్ లీగ్ లో భారీ ధరకు కొనుగోలు చేయడం విశేషం. మరోవైపు విలియంసన్ సౌతాఫ్రికా టీ20 లీగ్ లో డర్బన్ సూపర్ జెయింట్స్ తరపున ఆడాడు. డర్బన్‌లో ప్రిటోరియా క్యాపిటల్స్‌తో జరిగిన తన మొదటి మ్యాచ్‌లో 40 బంతుల్లో 60 పరుగులు చేసి రాణించాడు. ఐపీఎల్ లో విలియంసన్ ను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయకపోగా.. పాకిస్థాన్ సూపర్ లీగ్ లో అతనికి ఊరట దక్కింది.

**లండన్ స్పిరిట్ మెన్**

జేమీ స్మిత్, జేమీ ఓవర్టన్, లియామ్ డాసన్, డేవిడ్ వార్నర్ (ఆస్ట్రేలియా) , డేనియల్ వొరాల్, కేన్ విలియమ్సన్ (న్యూజిలాండ్), రిచర్డ్ గ్లీసన్, ల్యూక్ వుడ్, ఓల్లీ స్టోన్, ఆష్టన్ టర్నర్ (ఆస్ట్రేలియా), ఓల్లీ పోప్, జాఫర్ చోహన్, కీటన్ జెన్నింగ్స్, వేన్ మాడ్సెన్

# 45 మందిలో ఒక్కరిని కూడా కొనలేదు.. హండ్రెడ్ డ్రాఫ్ట్‌లో పాకిస్థాన్ ప్లేయర్లకు బిగ్ షాక్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆగస్టు 5న ప్రారంభం కానున్న ది హండ్రెడ్ 2025 ఎడిషన్ లో పాకిస్థాన్ ఆటగాళ్లకు ఊహించని షాక్ తగిలింది. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందిన ఈ లీగ్ డ్రాఫ్ట్ లో ఒక్క పాకిస్థాన్ ఆటగాడిని కూడా తీసుకోలేదు. గత కొంతకాలంగా పాక్ ఆటగాళ్ల నిలకడ లేమి తనమే ఇందుకు కారణమని తెలుస్తుంది. పాకిస్థాన్ స్టార్ ఆటగాళ్లకు సైతం హండ్రెడ్ లీగ్ లో నిరాశ తప్పలేదు. నసీమ్ షా, ఇమాద్ వసీంతో పాటు సూపర్ ఫామ్ లో ఉన్న ఓపెనర్ సైమ్ అయూబ్ తో సహా మొత్తం 45 మంది పాకిస్తానీ ఆటగాళ్ళు డ్రాఫ్ట్ కోసం తమ పేరును నమోదు చేసుకున్నారు. అయితే ఎనిమిది ఫ్రాంచైజీలలో ఏ ఒక్కరు కూడా వీరిని తీసుకోవడానికి ఆసక్తి చూపించలేదు. 2024 సీజన్ లో ది హండ్రెడ్‌లో అత్యంత ఖరీదైన పాకిస్తానీ ఫాస్ట్ బౌలర్ నసీమ్ షా (%లాఖ=% 36.2 మిలియన్లకు పైగా) కు ఎంపికయ్యాడు. ఇమాద్ వసీం, సైమ్ అయూబ్‌లు (%లాఖ=% 23.5 మిలియన్ల) షాదాబ్ ఖాన్, హసన్ అలీ, మహ్మద్ హస్నైన్‌లు (%లాఖ=% 22.7 మిలియన్లు) ఈ లీగ్ ఆడారు. ఛాంపియన్స్ ట్రోఫీలో సొంతగడ్డపై ఒక్క విజయం లేకుండా పరువు పోగొట్టుకున్న పాకిస్థాన్.. ఇప్పుడు ప్రపంచ లీగ్ ల్లో కూడా ఆ జట్టు ఆటగాళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆగస్టు 5 నుండి ఆగస్టు 31 వరకు ఈ టోర్నమెంట్ జరుగుతుంది. లార్డ్స్, ది ఓవల్, ఎడ్జ్‌బాస్టన్ వేదికలలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌ను లండన్ స్పిరిట్ తీసుకోగా.. ఇంగ్లాండ్ అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ ను ఎవరూ కొనలేదు. అండర్సన్ ఐపీఎల్ లో కూడా ఏ జట్టు వేలంలో తీసుకోలేదు. ఫ్రాంచైజీ క్రికెట్ ఆడడానికి సిద్ధమన్న ఈ ఇంగ్లాండ్ పేసర్ కు నిరాశే మిగిలింది. ఆండ్రీ ఫ్లింటాఫ్ కొడుకు రాకీ ఫ్లింటాఫ్ ను కొనడానికి ఎవరూ ముందుకు రాలేదు. ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ నూర్ అహ్మద్ తో పాటు ఇటీవలే ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణించిన న్యూజిలాండ్ బ్యాటర్ రచిన్ రవీంద్ర మాంచెస్టర్ ఒరిజినల్స్ తరపున ఆడనున్నారు.

# లక్నోకి ఊరట.. కేవలం బ్యాటర్‌గానే ఆడతానన్న ఆసీస్ ఆల్ రౌండర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ కు ముందు లక్నో సూపర్ జయింట్స్ కు గుడ్ న్యూస్. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ ఐపీఎల్ ఆడతానని కన్ఫర్మ్ చేశాడు. ఈ విషయాన్ని అతను గురువారం (మార్చి 13) ప్రకటించాడు. మార్ష్ వస్తున్నాడని సంతోషించే లోపే లక్నోకు బిగ్ షాక్ షాక్ ఇచ్చాడు. అతను కేవలం బ్యాటర్ గానే కొనసాగుతానని చెప్పడం విశేషం. దీంతో లక్నోకు కాస్త ఉపశమనం కలిగినట్టయింది. 33 ఏళ్ల ఈ ఆసీస్ ఆల్ రౌండర్ లక్నో తరపున ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్ లో మార్ష్ ను రూ. 3.4 కోట్లకు లక్నో జట్టు సొంతం చేసుకుంది. వెన్నుముక గాయంతో ఇబ్బంది పడుతున్న మార్ష్.. పూర్తిగా కోలుకున్నట్టు సమాచారం. గత మూడు సీజన్ లు గా మార్ష్ ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడాడు. అయితే అతను చాలాసార్లు గాయం కారణంగా జట్టుకు దూరం కావాల్సి వచ్చింది. ఢిల్లీ కంటే ముందు మార్ష్ గతంలో ఐపీఎల్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రైజింగ్ పూణే సూపర్‌జెయింట్స్, పూణే వారియర్స్, డెక్కన్ ఛార్జర్స్ తరపున ఆడాడు. నివేదిక ప్రకారం మార్ష్ మార్చి 18న లక్నో జట్టుతో కలవనున్నాడు. ఈ ఆల్ రౌండర్ తనకు ఎంతగానో తెలిసిన జస్టిన్ లాంగర్‌తో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. జనవరి 7న బిగ్ బాష్ లీగ్‌లో పెర్త్ స్కార్చర్స్ తరపున మార్ష్ చివరిసారిగా మ్యాచ్ ఆడాడు. గత కొంతకాలంగా మార్ష్ ఫార్మాట్ ఏదైనా ఘోరంగా విఫలమవుతున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 7 ఇన్నింగ్స్ లో 73 పరుగులు చేసి చివరి టెస్టుకు జట్టులో స్థానం కోల్పోయాడు. అనుభవం దృష్టిలో పెట్టుకొని ఛాంపియన్స్ ట్రోఫీలో అవకాశం దక్కినప్పటికీ గాయంతో దూరమవ్వాల్సి వచ్చింది. మార్ష్ ఓపెనర్ గా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఈ సీజన్ లో లక్నో జట్టును టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ నడిపించనున్నాడు. మార్చి 24 న ఢిల్లీ క్యాపిటల్స్ తో లక్నో సూపర్ జయింట్స్ తమ తొలి మ్యాచ్ ఆడనుంది.

# పవన్ కళ్యాణ్ హీరోయిన్ స్టైలిష్ అవతార్



దిశా పటానీ యొక్క ఇన్‌స్టాగ్రామ్ ఫ్యాషన్ గేమ్ పాయింట్‌లో ఉంది



కృతి సనన్ అద్భుతమైన బ్లాక్ డియోర్ లుక్



కన్నడ మూవీ 'పోర్కి' తో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ ప్రణిత సుభాష్. రెండో సినిమానే తెలుగులో చేసింది. 'ఎమ్ పిల్లో ఎమ్ పిల్లాడో' సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నిరాశ పరిచిన అందంతో ఆకట్టుకుని గుర్తింపు సొంతం చేసుకుంది. ఆ వెంటనే సిద్దార్థ్ హీరోగా నటించిన 'బావ' సినిమాలోనూ పల్లెటూరు అమ్మాయిగా నటించి పక్కింటి అమ్మాయి ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు నటనతో అలరించడం వల్ల హీరోయిన్‌గా మంచి పేరు సొంతం చేసుకుంది. అయితే లక్ కలిసి రాక పోవడంతో స్టార్ హీరోయిన్‌గా ఇమేజ్‌ను దక్కించుకోవడంలో విఫలం అయింది. పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించడం ద్వారా మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న ప్రణిత ఆ వెంటనే ఎన్టీఆర్‌తో కలిసి ఒక సినిమాలో నటించింది. స్టార్ హీరోల సినిమాల్లోనూ నటించిన ప్రణితకి సరైన బ్రేక్ దక్కలేదు. దాదాపు పదేళ్ల పాటు ఇండస్ట్రీలో వరుసగా సినిమాలు చేస్తూ వచ్చిన ప్రణిత ఈమధ్య కాలంలో కాస్త స్లో అయింది. పెళ్లి చేసుకుని తల్లి అయిన తర్వాత కూడా సినిమాల్లో నటించేందుకు ఈమె రెడీగా ఉంది. గత సంవత్సరం ఈమె నటించిన రెండు సినిమాలు ప్రేక్షకలు ముందుకు వచ్చాయి. ప్రస్తుతం కూడా ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నట్లు సమాచారం అందుతోంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి 15 ఏళ్లు దాటినప్పటికీ అందం విషయంలో ఇంకా కొత్త హీరోయిన్స్‌కి పోటీ అన్నట్లుగా ఉంటుంది. మూడు పదుల వయసులో పడ్డా కూడా ప్రణిత ఆకట్టుకుంటుంది. 20 ఏళ్ల పడుచు అమ్మాయి మాదిరిగానే ఇప్పటికీ అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ముఖ్యంగా ఈమె స్టైలిష్ డ్రెస్‌లో ట్రెండీ డ్రెస్‌ల్లో ఎక్కువగా అలరిస్తూ ఉంటుంది. ప్రతి సందర్భంలోనూ ప్రణీత సుభాష్ షేర్ చేసే ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా ఈమె మరోసారి స్టైలిష్ అవతార్‌లో కనిపించింది. విభిన్నమైన ఔట్ ఫిట్‌లో డిఫరెంట్ లుక్, స్టైల్‌తో అలరించిన ఈ అమ్మడు మరోసారి అలరించింది. క్యూట్ లుక్‌తో స్కిన్ షో చేయకుండానే ప్రణిత చూపు తిప్పనివ్వడం లేదంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రణిత అందంకు స్టార్ హీరోలకు జోడీగా ఇప్పటికి వరుసగా సినిమాలు చేయాల్సి ఉంది. సమంత స్థాయిలో స్టార్‌డంను సొంతం చేసుకోవాలి. కానీ ఆ స్థాయిలో ప్రణితకు ఆఫర్లు రాలేదు. లక్ కలిసి రాకపోవడంతో ఈమెకు దక్కాల్సిన గౌరవం, గుర్తింపు దక్కలేదు అనేది కొందరి అభిప్రాయం. ముందు ముందు అయినా ప్రణిత తన అందంతో అలరించి సీనియర్ స్టార్ హీరోలకు జోడీగా అయినా నటించే అవకాశాలు దక్కించుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com